స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 148 | ది.14-8-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# 2060 నాటికి భారత జనాభా 170 కోట్లు

● 63.3 కోట్లకు పడిపోనున్న చైనా





**న్యూఢిల్లీ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** భారత జనాభా 2060 నాటికి 170 కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుతుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. తర్వాత 12శాతం తగ్గుదల రేటుతో క్రమంగా దిగొస్తుందని తెలిపింది. 2100 వరకు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ కొనసాగుతుందని పేర్కొంది. ఈ మేరకు 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2024' పేరిట ఓ నివేదిక విడుదల చేసింది. 2100 నాటికి చైనా జనాభా 78.6 కోట్లు తగ్గి 63కోట్లకు పరిమితం కానుందని ఐరాస నివేదిక తెలిపింది. గతేడాది చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించిన భారత్, ఈ శతాబ్దం మొత్తం అదే హోదాను కలిగి ఉంటుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. 2024లో భారత్ జనాభా 145 కోట్లని అంచనా వేసింది. 2054 నాటికి అది 169 కోట్లకు చేరుతుందని తెలిపింది. ఆ తర్వాత క్రమంగా 150 కోట్లకు తగ్గుతుందని పేర్కొంది. భారత జనాభా 2060 నాటికి 170 కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుతుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. తర్వాత 12శాతం తగ్గుదల రేటుతో క్రమంగా దిగొస్తుందని తెలిపింది.

**2100 నాటికి చైనా కంటే రెండున్నర రెట్లు ఎక్కువ..** ప్రస్తుతం చైనా జనాభా 141 కోట్లని, 2054 నాటికి 121 కోట్లకు తగ్గుతుందని ఐరాస నివేదిక తెలిపింది. 2100 నాటికి అది 63.3 కోట్లకు పడిపోతుందని అంచనా వేసింది. 2100 నాటికి చైనా జనాభా కంటే భారత జనాభా రెండున్నర రెట్లు ఎక్కువ ఉంటుందని తెలిపింది. 2024-54 మధ్య చైనా జనాభాలో భారీ ఎత్తున తగ్గుదల నమోదవుతుందని ఐరాస నివేదిక పేర్కొంది. జపాన్, రష్యాలోనూ జనాభా వేగంగా దిగొస్తుందని వెల్లడించింది. ఐరాస నివేదిక అంచనా ప్రకారం 2024-54 మధ్య చైనా జనాభా 20 కోట్లు, జపాన్ జనాభా 2 కోట్లు, రష్యా జనాభా కోటి తగ్గనుంది. 2100 నాటికి చైనా జనాభా 78.6 కోట్లు తగ్గి 63 కోట్లకే పరిమితంకానుందని ఐరాస నివేదిక తెలిపింది.

**సంతాన సాఫల్యత రేటు పడిపోవడమే కారణం..** 2024లో 820 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా 2080ల్లో గరిష్ఠానికి చేరుతుందని ఐరాస నివేదిక అంచనా వేసింది. వచ్చే 50-60 ఏళ్లలో ప్రపంచ జనాభా 1030 కోట్ల వద్ద గరిష్ఠానికి చేరుకుని అక్కడి నుంచి దిగొస్తూ ఈ శతాబ్దం చివరకు 1020 కోట్లకు తగ్గుతుందని తెలిపింది. సంతాన సాఫల్యత రేటు గణనీయంగా పడిపోవడమే జనాభా తగ్గుదలకు కారణమని ఐరాస నివేదిక వివరించింది. చైనాలో సగటున ఒక్కో మహిళ తమ జీవితకాలంలో ఒకరికి మాత్రమే జన్మనిస్తున్నట్లు తెలిపింది. సంతాన సాఫల్యత రేటు 2.1 ఉండాలని, అప్పుడే ప్రస్తుత జనాభా అలాగే కొనసాగుతుందని ఐరాసలో జనాభా విభాగాధిపతి జాన్ విల్మోత్ తెలిపారు. 1.8 లేదా 1.5 కంటే తక్కువకు చేరితే జనాభా గణనీయంగా పడిపోతుందని పేర్కొన్నారు. చైనా సహా మరికొన్ని దేశాల్లో ప్రస్తుతం అదే జరుగుతోందని వివరించింది.

# ఉపాధి అవకాశాలు, సంపద సృష్టి కేంద్రాలుగా పోర్టుల నిర్మాణం

● పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఆహారశుద్ధి, ఆక్వా, ఉద్యానవన రంగాలతో పాటు ఖనిజాధారిత పారిశ్రామికాభివృద్ధి పార్కులు ఏర్పాటుకు అనుకూల పరిస్థితులున్నందుకు వాటి ఏర్పాటుకు తగిన కార్యాచరణను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామికాభివృద్ధి పార్కుల్లో ఎన్ని అభివృద్ధి చేశారు, ఇంకా అభివృద్ధి చేసేందుకు అవకాశాలున్న వాటిపై పరిశీలన చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ఏరియా ఆధారిత ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓడరేవులు, ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి సంబంధించి పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఇ శాఖలపై సచివాలయంలో సీఎం మంగళవారం సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నపారిశ్రామికాభివృద్ధి పార్కులు, కొత్తగా ఏర్పాటు కానున్న ఓడరేవులపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సియంకు వివరించారు. ఈ సందర్భంగా సియం మాట్లాడుతూ ఆహారశుద్ధి, ఆక్వా, ఉద్యానవన రంగాలతో పాటు ఖనిజాధారిత ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసేందుకు ఎక్కువ అవకాశాలను ఉన్నాయని అన్నారు. కావున వాటిని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఒక్కొక్క ఇండస్ట్రియల్ పార్క్ కనీసం 100 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 100 పార్కులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహారాష్ట్ర అత్యధిక ఇండస్ట్రియల్ పార్కులను కలిగి దేశంలో అగ్రస్థానంలో ఉందని, మన రాష్ట్రంలో ప్రస్తుతం 53 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని రానున్న రోజుల్లో మరిన్ని పార్కులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విజయవాడ మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్కును పునరుద్ధరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందో అక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను పోత్సహించాలన్నారు. రాష్ట్రంలో పీపీపీ విధానంలో ఇంటిగ్రేటెడ్ ఓడరేవుల అభివృద్ధికి తగిన మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహించబడుతున్న ఉత్తమ పోర్టులపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దేశంలో రెండవ అతిపెద్ద సముద్రతీర ప్రాంతాన్నికలిగి ఉన్నందున ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు మరిన్ని పోర్టులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లాజిస్టిక్ పరమైన రోడ్లు, రైల్ కనెక్టివిటీతో పాటు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంత హింటర్ ల్యాండ్ అనుసంధానంతో కూడిన ఇంటిగ్రేటెడ్ ఓడరేవుల నిర్మాణం జరిగినప్పుడే ఎగుమతి ఖర్చులు తగ్గి ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని చెప్పారు. ఆదిశగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇంటిగ్రేటెడ్ పోర్టుల ఏర్పాటుకై మాస్టర్ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ శాఖా మాత్యులు కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, సీయం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల శాఖ కమీషనర్ సిహెచ్.శ్రీధర్, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో ప్రస్థానం స్ఫూర్తిదాయకం

● ఇస్రో అపూర్వ ప్రయాణం వెనుక ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుంది
● గ్లోబల్ స్పేస్ ఎకానమీలోనూ భారత్ ముద్ర వేసింది
● ఎన్డీయే ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తుంది
● అపజయంలోనూ శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ ఇచ్చిన ధైర్యం గొప్పది
● ఇస్రోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుంది
● ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు, యువతలో అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించేలా ఇస్రోతో ఎంఓయూ చేసుకుంటాం
● శ్రీహరికోట షార్ లో నిర్వహించిన జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





**నెల్లూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** 'సామాన్యుడు ఈ రోజు ఎంతో ఆనందంతో అనుభవిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాల ప్రతిఫలాల వెనుక... జీవితంలో సుఖాలను, సంతోషాలను, బాధలను, బంధాలను సైతం త్యాగం చేసిన ఎందరో శాస్త్రవేత్తల శ్రమ దాగుంది. అంతరిక్ష పరిశోధనలే ప్రాణంగా పని చేస్తున్న ఎందరో మహానుభావుల పరిశ్రమ దాగుంది. దేశం కోసం, జాతి కోసం తమ సొంత కుటుంబాలను, ఇష్టాలను వదులుకొని, అవమానాలు, అవహేళనలను పట్టించుకోకుండా ముందుకు సాగిన గొప్ప వ్యక్తుల సాహస ప్రయాణం దాగుంది. వారే ఈ దేశానికి నిజమైన హీరోలు. ఆ అన్ సంగ్ హీరోలే నాకు నిజ జీవిత హీరోలుగా అనిపిస్తారు. తెరపై కనిపించకుండా దేశం కోసం జీవితాన్ని ధారబోసిన శాస్త్రవేత్తలు నాకు నిజమైన స్ఫూర్తిప్రదాతల'ని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన సంస్థ (షార్) నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ చిన్నారులు, కళాశాల యువత, షార్ శాస్త్రవేత్తలు, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఒక ఫార్ములా కనుక్కోవడానికి కాని, ఓ ప్రయోగం నిర్వహించేందుకుగానీ శాస్త్రవేత్తలు చేసే మేధో మధనం చాలా విలువైనది. ఆలోచనల్లో పడి వారు నిద్ర, ఆహారానికి కూడా ఒక్కోసారి దూరం అవుతారు. దేశానికి ఏదో ఒకటి చేయాలనే తపన, ఏకాగ్రత, శ్రమ అమూల్యమైనవి. వారికి ఈ దేశం ఏమిచ్చినా రుణం తీర్చుకోలేదు. అలాంటి హీరోలు ప్రజలకు తెలియాలి. వారు యువతలో నిరంతరం స్ఫూర్తి నింపాలి. చిన్నచిన్న విషయాలకే తల్లడిల్లిపోయే నేటి తరం యువతరానికి శాస్త్రవేత్తలు స్ఫూర్తిప్రదాతలుగా మారి, దారి చూపాలి. శాస్త్రవేత్తల కష్టాన్ని జాతి గుర్తించాలి. వారికి తగిన గౌరవం ఇవ్వడం, వారి మాటలను జాగ్రత్తగా వినడం ద్వారా కచ్చితంగా అవి గొప్ప జీవితం వైపు తీసుకెళ్తాయి.

**బలంగా కోరుకుంటే మంచి తప్పకుండా జరుగుతుంది..** నేను నెల్లూరులో చదువుకున్నాను. నాకు చిన్నప్పటి నుంచి శాస్త్రసాంకేతిక రంగాలు, అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ ఉండేది. స్కూల్లో టీచర్ ను పదేపదే దీనిపై ప్రశ్నలు అడిగేవాడిని. టీచర్ నాలో ఉన్న తపనను గుర్తించి... నన్ను స్కూలు సైన్స్ టీంలో వేసి ఆర్యభట్ట ఉపగ్రహ ప్రయోగం మీద ఓ నమూనా తయారు చేసి తీసుకురమ్మన్నారు. నానా రకాల పాట్లు పడి... అప్పుడున్న వనరులతో సాధారణ పేపర్ నమూనా తయారు చేయడానికే నాకు చుక్కలు కనిపించాయి.

# రాష్ట్రాభివృద్ధి చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖిస్తాం

● అభివృద్ధి, సంపద సృష్టి లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోంది ● పర్యాటకం, రైల్వే, మైనింగ్ రంగాల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం కోరాం ● ఢిల్లీలో నిర్వహించిన మైనింగ్ అధికారుల సమావేశంలో సానుకూలంగా జరిగింది ● రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూడలేక జగన్ రెడ్డి రోజుకో కుట్ర చేస్తున్నారు ● భూములు బొక్కేసి సీ కార్డు వాడుకోవడానికి జోగి రమేష్ సిగ్గుపడాలి ● రాష్ట్రాభివృద్ధికి ఉండే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామన్న మంత్రి కొల్లు రవీంద్ర



**న్యూఢిల్లీ/మచిలీపట్నం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకోవడానికి ఉండే ప్రతి అవకాశాన్ని కూడా ఉపయోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢిల్లీలో కేంద్ర గనులు, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. అనంతరం కేంద్ర అధికారుల్ని కలిసి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను అందించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అపారమైన సంపద ఉంది. దాదాపు 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉంది. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు సృష్టించే అవకాశం ఉన్నప్పటికీ, జగన్ రెడ్డి వినియోగించుకోలేదన్నారు. పైగా దోపిడీ కోసం రాష్ట్రంలోని వనరుల్ని వాడుకున్నాడనీ, అందుకే కేంద్ర ప్రభుత్వం నేషనల్ మైన్స్ ఇన్వెస్టిగేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసిందన్నారు. 2019-24 మధ్య కాలంలో జగన్ రెడ్డి చేసిన అరాచకాలు, దోపిడీ కారణంగా రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో నడిచిందనీ,ఒక్క ఇసుకలోనే దాదాపు లక్షల కోట్లు దిగమింగారన్నారు. బీచ్ శాండ్‌లో అద్భుతమైన మినరల్స్ ఉన్నాయనీ, వాటిని దేశం కోసం, రాష్ట్రం కోసం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. వ్యవస్థల్ని ప్రక్షాళన చేసేలా చర్యలకు శ్రీకారం చుడుతున్నామన్నారు.

**రాష్ట్రాభివృద్ధిని సువర్ణాక్షరాలతో లిఖిస్తాం..** కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని,జగన్ రెడ్డి సృష్టించిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే బయటపడుతు న్నామని, పోలవరం, అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకారం తెలిపిందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయనీ,ఇకపై రాష్ట్రంలో అన్నీ శుభ సూచకాలేనని, రాష్ట్రాభివృద్ధిని సువర్ణాక్షరాలతో చరిత్ర రాయబోతున్నామన్నారు.

**పర్యాటకాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను కేంద్ర టూరిజం సెక్రటరీకి వివరించమని, మచిలీపట్నం నియోజకవర్గంలో మంగినపూడి బీచ్, బ్యాక్ వాటర్స్ పర్యాటకాభివృద్ధికి ఎంతో తోడ్పడతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీచ్ రిసార్ట్స్ నిర్మాణానికి మెరుగైన అవకాశాలున్నాయనీ,. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్థాయి నివేదికతో త్వరలో వచ్చి కలుస్తానన్నారు. విజయవాడకు రైల్వే కనెక్టివిటీ ఉంది. మచిలీపట్నం %-% రేపల్లె లైన్ వేయగలిగితే మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారుల్ని కోరామన్నారు. కలకత్తా - చెన్నై రోడ్డును మచిలీపట్నం మీదుగా బీచ్ కారిడార్ ఏర్పాటు చేయగలిగితే రవాణా వ్యవస్థ పటిష్టమవుతుందనీ,అదే సమయంలో రైలు, రోడ్డు మార్గం పూర్తైతే అవనిగడ్డ, రేపల్లె, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. బందరు పోర్టు పూర్తైతే కనెక్టివిటీ కూడా పెరుగుతుంది. మచిలీపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు కాబోతోందని తద్వారా ఉద్యోగావకాశాలు పెరుగుతాయన్నారు.

**జగన్ రెడ్డి పాలనంతా స్కాములే..** ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే పెన్షన్ మొత్తాన్ని రూ.4000కు పెంచాం. కానీ, జగన్ రెడ్డి రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నాడన్నారు. అలాంటి వ్యక్తి కూటమిని ప్రశ్నించే అర్హత ఉందా అన్నారు.

# హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడన్న జగన్


● పలావు లేదు, బిర్యానీ లేదు... చంద్రబాబు మోసం ప్రజలకు అర్థమవుతోంది: జగన్



**అమరావతి, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శించారు. చంద్రబాబు బిర్యానీ పెడతానని చెప్పి మోసం చేస్తున్నాడని జనం మాట్లాడుకుంటున్నారని, జగన్ అధికారంలో ఉన్నప్పుడు పలావు పెట్టి బాగానే చూసుకున్నాడని కూడా అనుకుంటున్నారని వివరించారు. కానీ ఇప్పుడు పలావు లేదు, బిర్యానీ లేదు... ప్రజలకు పస్తులు తప్పడంలేదు... చంద్రబాబు చేస్తున్న మోసం ఏంటో ప్రజలకు బాగా అర్థమవుతోంది అని జగన్ వ్యాఖ్యానించారు. జగన్ ఇవాళ తాడేపల్లిలో అనకాపల్లి, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పైవ్యాఖ్యలు చేశారు. "ఇవాళ జగన్ అధికారంలో ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇవాళ ఇంటికి వచ్చి పథకాలు అందించే పరిస్థితి లేదు. మళ్లీ జన్మభూమి కమిటీలు, టీడీపీ నేతల చుట్టూ తిరగాలి. రైతు భరోసా అందడంలేదు, అమ్మ ఒడి లేదు... విద్యా దీవెన, వసతి దీవెన, సున్నా వడ్డీ, వాహనమిత్ర, ఫీజు రీయింబర్స్ మెంట్, మత్స్యకార భరోసా, ఉచిత పంటల బీమా ప్రీమియం... ఇవేవీ అందడంలేదు. చంద్రబాబు చేస్తున్న మోసాలను గమనిస్తున్న ప్రజల్లో ఆగ్రహం రగులుకుంటోంది. మనం మంచి పనులే చేశాం. ఈసారి ఎన్నికల్లో మనలను గెలిపించేది ఆ మంచి పనులే. కష్టాలు ఎప్పుడూ ఉండవు. గతంలో నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. చీకటి తర్వాత వెలుగు ఎలా ఉంటుందో... కష్టాల తర్వాత విజయం కూడా అలాగే వస్తుంది. ఆ విధంగానే, ఈ ఐదేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే" అంటూ జగన్ పేర్కొన్నారు.

# సెప్టెంబర్ మొదటి వారం నుండి రెవిన్యూ సదస్సులు

● ఉద్యోగుల బదిలీల కారణంగా వాయిదా ● నిజమైన అసైనీలకు న్యాయం చేసేందుకే భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేత ● రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గతంలో నిర్ణయించినట్లుగా రెవిన్యూ సదస్సులను ఈ నెల 16 నుండి కాకుండా వాయిదా వేస్తూ సెప్టెంబరు మొదటి వారంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నిజానికి రెవిన్యూ సదస్సులను ఈ నెల 15 వ తేదీన లాంచనంగా ప్రారంభించి, 16 వ తేదీ నుండి నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే చిత్తశుద్ధితో ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు పనిచేస్తున్న నేపథ్యంలో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి అయిన తదుపరి ఈ రెవిన్యూ సదస్సులను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పాత అధికారులతోనే ఈ సదస్సులను నిర్వహిస్తే సరైన ఫలితాలు రావని, ప్రజలకు న్యాయం జరగదని ప్రభుత్వం బావిస్తూ ఉద్యోగల బదిలీల ప్రక్రియ పూర్తి అయిన తదుపరి కొత్త అధికారులతో ఈ సదస్సులను నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఈ సదస్సుల్లో భాగంగా మొదటి 45 రోజుల పాటు భూ వివాదాలు, రీ-సర్వేలో జరిగిన తప్పిదాలకు సంబందించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, తదుపరి 45 రోజుల్లో అర్జీలపై తగు చర్యలు తీసుకుంటూ రెవిన్యూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ రెవిన్యూ సదస్సులను పకడ్బందీగా, పటిష్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారిని నోడల్ అధికారిగా నియమించడంతో పాటు ఆయా జిల్లాల్లోని మంత్రులు, అధికారులు కూడా ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అస్సైన్డు భూముల విషయంలో ఎన్నో అవకతవకలు, మోసపూరితమైన రిజిస్ట్రేషన్లు జరిగినట్లుగా ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయన్నారు. ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ ఆధారంగా మోసపూరితమైన ఆధారాలతో కొన్ని రిజిస్ట్రేషన్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. గతంలో ఈ విధంగా జరిగిన మోసపూరిత రిజస్ట్రేషన్లపై పూర్తి స్థాయిలో అధ్యయనం, విచారణ జరిపి నిజమైన ఎస్సైనీలకు ఎటు వంటి అన్యాయం జరుగకుండా, వారికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ భూముల రిజిస్ట్రేషన్లను మూడు నెలలపాటు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిషేదిత భూముల చట్టంలోని 22(ఎ) జాబితాను కూడా పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేయడం, ఎన్నో అవకవతకలకు పాల్పడటం జరిగిందన్నారు. ఒక్కొక్క కేసును అధ్యయనం చేసి బాదితులకు న్యాయం చేసే విధంగా వాటన్నింటినీ క్రమబద్ధీకరించాలనే లక్ష్యంతోనే మూడు మాసాలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**14-8-2024 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : నవమి ప.10.24 వరకు
నక్షత్రం : అనూరాధ ప.12.13 వరకు
వర్జ్యం : సా.6.12 నుండి 7.55 వరకు
దుర్ముహూర్తం : ప.11.42 నుండి 12.33 వరకు
రాహుకాలం : ప.12.07 - 1.42 వరకు
మంచి సమయం : ప.9.00 నుండి 9.50 వరకు
సూర్యోదయం : 5.47కి
సూర్యాస్తమయం : 6.27కి


వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు అనేక రంగాల్లో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. మీరు ప్రత్యర్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు భాగస్వామ్యంతో ఏదైనా పని చేయడం వల్ల నష్టాన్ని ఎదుర్కోవచ్చు. మీ జీవిత భాగస్వామి మీ గురించి చెడుగా భావించొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు అన్నదమ్ముల సహకారంతో క్రమంగా పనులన్నీ పూర్తవుతాయి. మీరు స్నేహితులతో సుదీర్ఘ పర్యటనకు వెళ్లాలని ప్లాన్ చేయొచ్చు. కానీ ఎవరైనా అందులో అడ్డంకులు సృష్టించొచ్చు. ఈరోజు మీరు కార్యాలయంలో పనిచేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా కొత్త పని చేయాల్సి వస్తే అనుభవం ఉన్న వ్యక్తులను సంప్రదించాల్సి ఉంటుంది. మీ బంధువుల నుంచి గౌరవం పొందే అవకాశాలున్నాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు పెద్ద నష్టం రావొచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి. ఏ పని అయినా చాలా జాగ్రత్తగా చేయాలి. మరోవైపు ఈరోజు విహారయాత్రకు వెళ్లాలని ఆలోచిస్తున్నట్లయితే, దానికి మంచిగా ఉంటుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో ప్రభుత్వ రంగంలో ఉండే వారు అద్భుత ఫలితాలు పొందే అవకాశం ఉంది. అయితే మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. అప్పుడే మీకు మంచి ప్రయోజనం కలుగుతుంది. మీరు కొత్త వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే, సమయం అనుకూలంగా ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు వ్యాపారానికి సంబంధించి కొన్ని ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే మీరు భవిష్యత్తులో లాభాలను పొందుతారు. ఈరోజు అనేక పనులు ఏకకాలంలో నిర్వహించడం వల్ల కుటుంబంలో కొంత ఇబ్బంది ఏర్పడొచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ప్రభుత్వానికి సంబంధించిన పనిని కష్టపడి పూర్తి చేయొచ్చు. అయితే ఈరోజు మీ నాన్నగారి ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉంది. ఈ సమయంలో వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. సీనియర్ అధికారుల సహాయంతో పాత వివాదాల నుంచి ఉపశమనం పొందుతారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కొత్త పరిచయాల నుండి లాభపడతారు. మీ వ్యాపారంలో కొత్త ఒప్పందం ఖరారు కావచ్చు. కాబట్టి ఈరోజు మీకు భారీ లాభాలు వచ్చే అవకాశాలున్నాయి. ఉద్యోగులు కార్యాలయంలో సహోద్యోగులతో కలిసి పని చేస్తారు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో ఆస్తి పెరిగే అవకాశం ఉంది. మీ వ్యాపారంలో ఎవరికైనా అప్పుగా ఇచ్చినట్లయితే, దానిని తిరిగి పొందడానికి ఈరోజు మీరు చాలా కష్టపడాల్సి ఉంటుంది. సామాజిక, మతపరమైన కార్యక్రమాలలో పాల్గొనడం వలన మీ గౌరవం పెరుగుతుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భవిష్యత్తు కోసం కొన్ని కొత్త ప్రణాళికలు వేసుకునే అవకాశం ఉంది. ఈరోజు మీరు రోజంతా ప్రభుత్వ అధికారుల సహకారం నుండి ప్రయోజనం పొందే అవకాశం ఉంది. మరోవైపు మీ గృహ జీవితంలో కొంత ఒత్తిడి ఉండొచ్చు. ఈరోజు మీ జీవిత భాగస్వామి కొంత కోపంగా ఉండొచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారికి తాము చేసే పనిలో సానుకూల ఫలితాలొస్తాయి. విద్యార్థులు ఉపాధ్యాయుల నుండి మద్దతు పొందుతారు. భవిష్యత్ వ్యూహం గురించి పని చేస్తారు. అయితే మీ పనిలో రహస్య శత్రువులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

# సమ్మె బాటలో జూడాలు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండు..




**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** వైద్య విద్యార్థినిపై కోల్ కతా నగరంలో జరిగిన అత్యాచారం, హత్య ఉదంతానికి జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం నుండి విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టారు.దీనితో రంగరాయ వైద్య కళాశాల బోధనా ఆసుపత్రి కాకినాడ జీజీహెచ్ లో వైద్య సేవలకు అంతరాయం కలిగింది.ఈనెల 9న శుక్రవారం కోల్ కత్తాలోని ఆర్జికర్ వైద్య కళాశాలలో రెండో సంవత్సరం పోస్టుగ్రాడ్యుయేట్ స్టూడెంట్ మృతదేహం,హాస్పిటల్ ఎమర్జెన్సీ బిల్డింగ్ లోని సెమినార్ హాల్ లో పోలీసులు రిసీవ్ చేసుకున్న సంగతి తెలిసిందే..వైద్య విద్యార్థిని అత్యాచారం,హత్యకి గురి అయ్యినట్టు పోలీసులు నిర్ధారించారు.జరిగిన సంఘటనకు సంతాపం తెలియజేస్తూ,ఏపీ జూడా అసోసియేషన్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో సమ్మె చేయాలని జూడలకు పిలుపునిచ్చింది. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్లు కూడా పాల్గొంటున్నారు. సోమవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.నిరసన లోని భాగంగా రాష్ట్రం లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజెస్ అనుసంధ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో అత్యవసర సేవలు మినహా మిగతా సేవలు అన్నీ రాష్ట్రా వ్యాప్తంగా నిలిపివేశారు.దేశ వ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్, తీసుకుని రావాలని,ఇలాంటి పరిస్థితులు మళ్ళీ పునరావృతం జరుగకుండా కఠిన చట్టాలు తేవాలని వారు డిమాండు చేశారు.ఏపీ జూడా అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి కాకినాడ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో కాకినాడ శాఖ అధ్యక్షుడు డా.మనోహర్,జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ రవాణా కాకినాడ పోర్టు ద్వారానే త్వరలో అక్రమార్కుల అరెస్టు..


● ఒకే కుటుంబం కనుసన్నల్లోనే పోర్టు కార్యకలాపాలు ● నిఘా కోసం మరిన్ని చెక్ పోస్టులు ● పౌసరఫరాలశాఖ మంత్రి మనోహర్



**కాకినాడ, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** అక్రమ రేషన్ బియ్యం రవాణా కాకినాడ పోర్టు ద్వారా జరిగిందని ఈ వ్యవహారంలో త్వరలో అరెస్టు లుంటాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. తన ఉభయ గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం కాకినాడలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో పౌరఫరాలశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే 41A నిబంధన కింద నోటీసులు ఇచ్చి రేషన్ బియ్యం అక్రమ తరలింపు చేసిన వారి అరెస్టులు కూడా ఉంటాయని స్పష్టం చేశారు. ఇప్పటికే 6A కింద నోటీసులు ఇచ్చి క్రిమినల్ కేసులను వారిపై నమోదు చేశామన్నారు.కాకినాడ పోర్టును రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డాగా మార్చుకుని ఊహించని విధముగా గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు జరిగిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారమంతా ఒకే కుటుంబం కనుసన్నల్లోనే కార్యకలాపాలు నడిచాయని మంత్రి పేర్కొన్నారు.అనధికార కార్యక్రమాలు ఆగాలని ప్రభుత్వం భావిస్తుందని అందువల్ల చెక్ పోస్టు దగ్గర ఇబ్బందులు లేకుండా అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అవసరం అయితే మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులతో సమావేశం ముందుగా 10గంటలకు జరుగుతుందని సమాచారం పంపారు. తర్వాత 9గంటలకు అంటూ సమాచారం పంపినా ఉదయం 11గంటలు దాటిన కూడా సమావేశం ప్రారంభించకపోవడం గమనార్హం. సమావేశం అనంతరం పోర్టులో జరిగే కార్య్రక్రమాలను సందర్శించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,పౌర సరఫరాలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి & రీహేబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com


ప్రొ॥ జి.రాంబాబు సెల్ 9912288666 9010033294
శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు,పొలాలు అమ్మదలచినా,కొనదలచినా సంప్రదించండి
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టి, వార్నిష్, పియు, అల్యూమినియం పెయింట్స్, కెపిఎఫ్ గ్రే ఎన్‌సి తిన్నర్, బీరువా ఫర్నిచర్‌లకు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్ విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు
VIJAYA





SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHEVISES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G, M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB


## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** దుమ్ముల పేట ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు ఆధ్వర్యంలోస్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్యం దుమ్ముల పేట తారకరామ నగర్ ,సాయి బాబా గుడి వద్ద పిఠాపురం సిఎంసి వైద్య సిబ్బంది చే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది స్థానికులు అందరూ ఈ అవకాశం ఉపయోగించుకొని కంటి సంబందించిన సమస్యలు చూపించు కోవాలని నిర్వాహకులు చోడిపల్లి సతీష్ మిత్ర బృందం తెలియ చేసారు


గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.
-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ


# పసిబిడ్డకు మహా కష్టం..పెద్ద మనసు చాటుకున్న పుట్టగుంట



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బొమ్ములూరుకు చెందిన ఆరు నెలల బాలుడు సోదిమెళ్ల అశ్విన్ పుట్టుకతోనే అరుదైన వ్యాధితో జన్మించాడు.. మల ద్వారం లేకుండా పుట్టిన అశ్విన్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు..దీనికి శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇది చాలా సంక్లిష్టమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తల్లిదండ్రులు రవికుమార్, రాజాకుమారి దిక్కుతోచని పరిస్థితుల్లో మనోవేదన పడుతున్నారు..శస్త్రచికిత్సకు సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితిలో తల్లడిల్లిపోతున్నారు.. బాలుడి తల్లి రాజాకుమారి స్వగ్రామం బాపులపాడు మండలం బొమ్ములూరు కావడంతో తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్ కుమార్, గ్రామస్థులు పారిశ్రామికవేత్త, పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ ను ఆశ్రయించారు.. వెంటనే స్పందించిన ఆయన విజయవాడ ఆంధ్రా హాస్పిటల్ ఎండీ రమణమూర్తితో మాట్లాడారు..బాలుడికి శస్త్రచికిత్స చేయాలని, కోరారు..దీనికి రమణమూర్తి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు. వైద్య ఖర్చులకయ్యే మొత్తాన్ని తానే భరిస్తానని పుట్టగుంట హామీ ఇచ్చారు..దీంతో ఆంధ్రా హాస్పిటల్ లో ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్రచికిత్సకు వీలుగా తదుపరి ఏర్పాట్లు చేపట్టారు.

# వీరవల్లి పాల సొసైటీలో బోనస్




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పంపిణీ కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి పాల సొసైటీలో సుమారు 120 మంది రైతులకు ఒక లక్ష యాభై మూడు వేల రూపాయలు సంఘ అధ్యక్షులు కసుకుర్తి నిరంజనరావు చేతుల మీద అందజేయడం జరిగింది. ఈ పంపిణీ లో సొసైటీ డైరెక్టర్లు కోడేబోయినబాబి, లంక వెంకటేశ్వరరావు, దోసరి సురేష్, సొసైటీ కార్యదర్శి చలమూరి రామచంద్రరావు, హెల్పర్ అమృతపల్లి శ్రీనివాసరావు, తదితరు సంఘం డైరెక్టర్లు పాడి రైతులు పాల్గొన్నారు.

# సుబ్బు సేవలు అభినందనీయం..



**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాతా పూర్ పీపుల్ ఫౌండేషన్ అధినేత నందం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బును ఆయన ఘనంగా సన్మానించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రమంతటా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శమన్నారు. సుబ్బు మాట్లాడుతూ నందం శ్రీనివాస్ గత 2017 నుంచి మాతాపూర్ పీపుల్ ఫౌండేషన్ సంస్థ నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నారన్నారు.అనంతరం అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ 806వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఎన్ఐఆర్ఎఫ్ 2024 ర్యాంకింగ్ లలో సత్తా చాటిన ఎల్ బి ఆర్ సి ఈ

**మైలవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** విద్యా మంత్రిత్వ శాఖ (MOE), గవర్నమెంట్ అఫ్ ఇండియా విడుదల చేసిన 2024 ప్రతిష్టాత్మక ఇండియా ర్యాంకింగ్ లలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కు జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విభాగంలో ఎన్ఐఆర్ఎఫ్ NIRF (National Institutional Ranking Frame Work) ర్యాంక్ బ్యాండ్ 201-300 లో స్థానం సంపాదించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మంగళవారం ప్రకటనలో తెలియజేశా రు.ప్రతి సంవత్సరం విద్యా మంత్రిత్వ శాఖ (MOE) దేశంలోని ఇంజనీరింగ్ విద్యా సంస్థలలో వివిధ ప్రామాణికాలైన రీసెర్చ్ ప్రాజెక్ట్స్, పరిశోధన ఫలితాలు, అధ్యాపకుల డాక్టరేట్ ల సంఖ్య, విద్యార్థుల ప్లేస్మెంట్స్ వివరాలు,బోధనా సిబ్బంది పనితీరు,విద్యార్థుల రిజల్ట్, అధునాతన ల్యాబ్ లు మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఆధారంగా చేసుకొని ఈ ర్యాంకులను ఇస్తారని తెలిపారు.

**కళాశాలకే గర్వకారణం: హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి**

ఈ ఏడాది లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కి జాతీయ స్థాయి లో ఇంజనీరింగ్ విభాగంలో NIRF ర్యాంక్ బ్యాండ్ 201-300 రావటం గర్వకారణమని కళాశాల కో ఫౌండర్, హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి అన్నారు.కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి,ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి మరియు ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు లతో కలిసి జయప్రకాష్ రెడ్డి మాట్లాడు తూ మున్ముందు అన్ని అంశాలలో తమ కళాశాల పనితీరు మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు.లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలో ర్యాంక్ బ్యాండ్ లో స్థానం సంపాదించటం మాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.జాతీయ స్థాయిలో తమ కళాశాల కు మంచి గుర్తింపు రావడానికి కృషి చేసిన కళాశాల NIRF కోర్ కమిటీ సభ్యులను, విభాగాధిపతులు,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియ చేశారు.

## జి.కొండూరు మండలంలో 16 నుంచి రెవిన్యూ సదస్సులు

**జి.కొండూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మండలంలో ఆగస్టు 16వ తేదీ నుంచి రెవిన్యూ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు స్థానిక తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ గ్రామ సదస్సులకు తహశీల్దార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్,మండల, గ్రామ సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ ప్రతినిధి,ఆయా గ్రామ రెవిన్యూ అధికారులు,అటవీ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు హాజరు కానున్నట్లు తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ-సభ జరుగుతుం దని రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.16వ తేదీన వెలగలేరు, నరసాయిగూడెం(గ్రామ సచివాలయం) 17న కుంటముక్కల (కుంటముక్కల పిఎసిఎస్ ) 20వ తేదీ చెవుటూరు (గ్రామ సచివాలయం)22వ తేదీ గుర్రాజుపాలెం(గ్రామపంచాయతీ కార్యాలయం)24వ తేదీ వెంకటాపురం (గ్రామపంచాయతీ కార్యాలయం)27న దుగ్గిరాలపాడు(గోపాలమిత్ర భవనంలో) 29న పినపాక,కడిం పోతవరం (గ్రామపంచాయతీ కార్యాలయం) 31వ తేదీ కట్టుబడిపాలె (గ్రామపంచాయతీ కార్యాలయం ) సెప్టెంబర్ 3వ తేదీ తెల్లదేవరప్పాడు (గ్రామపంచాయతీ కార్యాలయం)4వ తేదీ గంగినేనిపాలెం,పెట్రంపాడు (పిఎసిఎస్ గంగినేనిపాలెం)5వ తేదీ గడ్డమణుగు, లోయ(గ్రామ సచివాలయం) 5వ తేదీ కోడూరు(గ్రామ సచివాలయం)6వ తేదీ చిన నందిగామ(గ్రామపంచాయతీ కార్యాలయం)10న కందులపాడు, చేగిరెడ్డిపాడు(గ్రామపంచాయతీ కార్యాలయం )10వ తేదీ వెల్లటూరు, భీమవరప్పాడు(గ్రామ సచివాలయం) 12న హవేలి ముత్యాలంపాడు (గ్రామ సచివాలయం) 17వ తేదీన ఆత్కూరు (గ్రామపంచాయతీ కార్యాలయం)19న సున్నంపాడు (గ్రామపంచాయతీ కార్యాలయం) 21న చెర్వు మాధవరం (గ్రామపంచాయతీ కార్యాలయం)24న జి.కొండూరు (కమ్యూనిటీ హాల్ ) గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

# "శ్రీ స్టార్ యునిసెక్స్" సెలూన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల డివిజన్ నందు వెంకటేష్ నాయి ఆధ్వర్యంలో "శ్రీ స్టార్ యునిసెక్స్ సెలూన్" ను మంగళవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ నేటి రోజులలో కేశాలంకరణకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని వినియోగదారులకు అన్ని రకాల సేవలను అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, బలరాం, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, పులి మహేష్, వెంకటేష్ నాయి, వివిఎస్ఆర్ వెంకటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంతో ఐక్యతను చాటుదాం- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మంగళవారం మేడ్చల్ జిల్లా తపాలాధికారి జి. సంపత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంపై కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ సందేశ ప్రతితో పాటు జాతీయ జెండాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో దేశ ప్రజలంతా పాల్గొని ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ లాల్ సింగ్, పోస్ట్ మెన్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# నిండు ప్రాణం కాపాడిన జగద్గిరిగుట్ట పోలీసులు

## టెక్నాలజీ సహకారంతో ఒక గంట వ్యవధిలో కేసు ఛేదించిన పోలీసులు



**జగద్గిరిగుట్ట ఆగస్టు 13 (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని ఇబ్బందులతో ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని ఫిర్యాదు అందిన ఒక గంట వ్యవధిలోనే టెక్నాలజీ సహకారంతో గుర్తించి నిండు ప్రాణాన్ని జగద్గిరిగుట్ట పోలీసులు కాపాడారు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బీరప్ప నగర్ కు చెందిన మాలంపాక బాబీ (28) అనే వ్యక్తి సోమవారం మధ్యాహ్నం కొన్ని ఇబ్బందుల నేపథ్యంలో ఇంట్లో నుంచి డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లాడు. అనంతరం తన బావమరిదికి ఫోన్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. వెంటనే అతని భార్య తెలిసిన వారిని సంప్రదించిన ఆచూకి లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ అతని సెల్ ఫోన్ సిగ్నల్స్ ను ట్రేస్ చేసి సికింద్రాబాద్ లో మహంకాళి ఏరియా లో ఉన్నట్లు గుర్తించి వెంటనే సిబ్బందిని పంపించి ఫిర్యాదుదారుని తో పాటు వెతకగా ఓ లాడ్జ్ లో ఉన్నట్లుగా గుర్తించిన జగద్గిరిగుట్ట సిబ్బంది హుటాహుటినా అతని వద్దకు చేరుకున్నారు. అప్పటికే దోమల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా గుర్తించి గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి టెక్నాలజీ సహకారంతో నిండు ప్రాణం కాపాడటంలో చాకచక్యంగా వ్యవహరించిన జగద్గిరిగుట్ట సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు, సీఐ క్రాంతి కుమార్ అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శ్రీరాముల వెంకట కుమార్ (డాన్ వెంకట్ )

**కూకట్ పల్లి, ఆగస్ట్ 13(వార్తాప్రభ):** వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ నేతృత్వంలో వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీరాముల వెంకట కుమార్ (డాన్ వెంకట్ )శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, దొరపల్లి పరుశురాములు, కచ్చిగాల రమేష్, నాగుల మల్లేష్, బొల్లం యాకయ్య, బోడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా... ప్రతి భారతీయుని బాధ్యత!!

- జెండా పండుగలో ఉత్సాహంగా పాల్గొనాలి
- ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి
- కందుల సంధ్యారాణి, రామగుండం బిజెపి ఇన్చార్జ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 13 (వార్తాప్రభ ప్రతినిధి)**హర్ ఘర్ తిరంగా... ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు మంగళవారం గోదావరిఖనిలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలను పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు బిజెపి నాయకులు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... జెండా పండుగలో జాతి, మతం, కులం, పేద, ధనిక అనే బేధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతను మువ్వన్నెల జెండాతో కాపాడాలి అని అన్నారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి అని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆగస్టు 9 నుండి ఆగస్టు 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కొనసాగుతుందని, స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి రమేష్ పై వెంకటేష్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం - శివ చౌదరి.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 13 (వార్తాప్రభ):**కూకట్ పల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అని, మాధవరం కృష్ణారావు అభివృద్ధి ప్రదాత అని నువ్వు చెప్తున్నావ్ వెంకటేష్,నిజమే బాగా అభివృద్ధి చెందింది చెరువులన్నీ కూడా క్రమబద్ధీకరించి చాలామంది బిల్డర్ల కోసం, అందరికీ నివాసయోగ్యం కోసం నిర్మాణరంగంలో బాగా అభివృద్ధి చెందింది.అలాగే నాలాల పైన సక్రమమైన, అక్రమమైన కట్టడాలతో బాగా అభివృద్ధి చెందింది.పార్కుల పేరుతో, ఫిష్ మార్కెట్,నర్సరీ, డంపింగ్ యార్డ్, రైతు బజారు మరియు వైన్ షాప్ కేపీ హెచ్ బి కాలనీ రోడ్లు మూసి వేయించి మీ కృష్ణారావు మరియు అనుచర వర్గం వసూలు దందాలతో చాలా బాగా అభివృద్ధి చేశారు.అలాగే నాయనా వెంకటేష్ ఎమ్మెల్యేగా టికెట్ తీసుకునే ముందు కృష్ణారావు ఆస్తి ఎంత? ఇప్పుడు ఎంత? కూకట్ పల్లి ప్రజలకు బాగా తెలుసు అని కాంగ్రెస్ నాయకులు శివ చౌదరి పేర్కొన్నారు. బండి రమేష్ అన్న ఫస్ట్ నుంచి వ్యాపారవేత్త. రాజకీయాల్లోకి వచ్చి తన సొంత డబ్బు ప్రజలకు పంచి పెట్టిన ఘనత తనది. అంతేగాని రాజకీయాల్లోకి వచ్చి వేల కోట్ల మీ అధిపతిలా దండుకోలేదన్నారు..ప్రజలకు సేవ చేయాలి అనే తపన ఉండాలి గాని వార్డు మెంబర్ కావాలి,సర్పంచ్ కావాలి, కార్పొరేటర్ అయితేనే సేవ చేయాలి అని ఎక్కడా లేదు,సేవ చేయాలనే తపన ఉండాలి గుర్తుపెట్టుకో. ఈ నియోజకవర్గంలో ఉంటేనే సేవ చేయాలి పక్క నియోజకవర్గ వాళ్ళు ప్రజాసేవ చేయొద్దు.. అలాగే పక్క నియోజకవర్గం వాళ్ళు ముఖ్యమంత్రి అవ్వొద్దు అని రాజకీయాల్లో ఎక్కడా లేదు.కృష్ణారావు అన్న అత్యధిక మెజార్టీతో గెలుపొందాడు అని చెప్పిందే చెప్పి.. చెప్పిందే చెప్పి నియోజకవర్గ ప్రజలకు హాస్యంగా ఉంది. పార్లమెంటు ఎలక్షన్లో ఇదే బిఆర్ఎస్ పార్టీ కనీసం డిపాజిట్లు కూడా రాలేదు.కాంగ్రెస్ పార్టీకి 65000 ఓట్లు నుంచి 85 వేల ఓట్లుకి తీసుకెళ్లిన నాయకుడు బండి రమేష్ గుర్తుపెట్టుకో. కార్పొరేట్ ఎన్నికలు 1 సం"లో వస్తున్నాయి ఉన్నవాళ్లను కాపాడుకొని కనీసం డిపాజిట్లు అన్న తెచ్చుకునే కార్యక్రమం మీద దృష్టి పెడితే పార్టీ కనుమరుగు కాకుండా ఉంటుంది జాగ్రత్త.కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి పేరుతో చెరువులు కబ్జాలు, పార్కుల కబ్జాలు, చేపల మార్కెట్లో దందాలు, పూల మార్కెట్ల పై అనుచరుల ఆగాలు.... ఇలా చెప్పుకుంటే పోతే ఒకటి కాదు రెండు కాదు మొత్తం కూకట్ పల్లి నియోజకవర్గం ఆగం ఆగం.బండి రమేష్ అధికారులను బెదిరించావని మాట్లాడుతున్నావు. దందాలు వసూలు చేయటానికి, అర్రులు చాచి అనుచరుల ద్వారా దందాలు చేపించడానికి నియోజకవర్గం రాలేదు. పని చేయని అధికారులపై కొరడా జలుపించడానికి ఆయన సిద్ధం. ఆయన వెంట పది రోజులు తిరుగు,ప్రజల పక్షాన, ప్రజల కొరకు ఏ విధంగా పోరాటం చేయాలో తెలుస్తుంది.బాలాజీ నగర్ విజయ దుర్గ టిఫిన్ సెంటర్ దగ్గర ప్రజా అవసరాల కోసం ఉంచిన స్థలాన్ని కబ్జా చేసి రేకుల షెడ్డు వేసి, అద్దె వసూలు చేస్తున్న విధానం నీది.సెప్టిక్ ట్యాంక్ పై కూడా చికెన్ సెంటర్ పెట్టి అద్దెలకు తిప్పుకుంటున్న విధానం మీ నాయకుడు మాధవరం ద్వారా మీరు నేర్చుకుంది. మీరు మాట్లాడే ముందు ప్రజా వినియోగార్థం ఉంచిన స్థలాల్లో వాటి మొత్తాన్ని తొలగించిన తర్వాత రండి. ప్రజా స్థలాలు, చెరువులు,ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయటం, స్థలాలలో దందాలు వసూలు చేయటం మీరు మీ నాయకుడి విధానం.వసూలు చేసే దందా బ్యాచ్ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమీ నాయకుడు, కార్యకర్తల ద్వారా ప్రజల రక్తాన్ని ,చిరు వ్యాపారుల చెమటను దండుకునే విధానం,వసూలు చేసే విధానం,మిదిఆకాశానికి ఉమ్మి సూర్యుడి మీద ఉమ్మేసానని ఆనందపడే సంబర బ్యాచ్ మీది.కార్పొరేటర్ అందర్నీ పక్కన పెట్టుకొని పని చేయించకుండా, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజా పరిపాలన చేయటం చేతగాక, అధికారులను గాలికి వదిలేసి,బండి రమేష్ పై పడి ఏడవటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉంది.తను ఓడిపోయిన నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ అధికారులు చేత నియోజకవర్గంలోనే పని చేపిస్తున్న ఏకైక వ్యక్తి బండి రమేష్ అని శివ చౌదరి అన్నారు.

# రానున్న ఎన్నికలలో యువతకు ప్రాధాన్యత - కేటీఆర్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (వార్తాప్రభ):**రానున్న ఎన్నికల్లో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.నిజమైన గులాబీ కార్యకర్తలకు పార్టీ పదవులు దక్కనున్నట్లుగా వెల్లడించారు.పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు.భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం నందినగర్‌లోని ఆయన నివాసంలో కలిసి ఫోటో ఫ్రేమ్‌ను అందజేశారు.దాన్ని చూసి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాల్ని జనంలోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లిలోని రాజకీయ పరిణామాలపై కేటీఆర్ ఆరా తీశారు.జనంలో ఉండాలని రవీందర్ యాదవ్‌కు ఈ సందర్భంగా సూచించారు. రానున్న రోజుల్లో మంచి అవకాశం దక్కనున్నట్లుగా వెల్లడించారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు.

# మా వాటా మాకే కావాలి..

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పుస్తకావిష్కరణ



**వలిగొండ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కేంద్రంలోని బిసి సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ప్రముఖ కవి రచయిత భూబార్ గౌరీ శంకర్ రచయించిన మా వాటా మాకే అని పుస్తకాన్ని రచయిత ఆలోచన మేరకు వివిధ కులాల వారి ఆధ్వర్యంలో ఘనంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాయిని యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా బిసి జనగణ జరిపి 42% శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మా ఈ పోరాటం పుస్తకము ఏ పార్టీకి వ్యతిరేకం కాదు అనాదిగా నిర్లక్ష్యానికి గురైనటువంటి బీసీలు అందరూ రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఏ పద్ధతిలోనైనా ఆర్.ఎస్.ఎస్ నుంచి ఆర్.ఎస్.వి వరకు కలిసి పని చేసే విధంగా బహుజనుల రాజ్యాంగ సాధన కొరకు చట్టసభలో రిజర్వేషన్ కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్,మొగుళ్ల శ్రీనివాస్,డేగల పాండరి,ఐటిపాముల ప్రభాకర్,గంజి నారాయణ,కొండూరు భాస్కర్,అంజయ్య,కాసుల వెంకన్న,ఎమ్మె లింగస్వామి,గంజి బాల నరసింహ,మిరియాల శ్రీనివాస్,వెంకటేశం,సాయి యాదగిరి,నరహరి,నరేందర్ పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

# తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి బిజెపి నాయకులు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తో తరలి వెళ్ళి మంగళవారం మహారాష్ట్ర తుల్జాపూర్‌లో కొలువైన తుల్జా భవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారికి వేద పండితులు ఆశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.వారి వెంట గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర,జిల్లా,అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు డివిజన్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా-బట్టు హుస్సేన్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవి పల్లి, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, రాష్ట్ర కన్వీనర్ మాలోతు సైదా నాయక్,ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సదస్సులో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడుగా లక్ష్మీదేవి పల్లి మండలం గడ్డిగుట్ట గ్రామనివాసి బట్టు హుస్సేన్ నాయకును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తనపై నమ్మకం తో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్ష నియమించినందుకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు బంజారా సమాజానికి రుణపడి ఉంటానని మీ నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తానని రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సంఘ పరంగా లంబాడి జాతిని అభివృద్ధికి తోడ్పడతానని సేవాలాల్ సేన, సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి సేవాలాల్ సేన నాయకులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త టి. భాస్కర్ గౌడ్ కు డాక్టరేట్



**కుత్బుల్లాపూర్,ఆగస్టు 13 (వార్తా ప్రభ) :** సమాజంలో తనదైన శైలిలో తోటివారికి సహాయం అందించాలనే తపనతో వందల మందికి చేయూతనిచ్చిన తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ కు పాండిచ్చేరి ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటిలో నిర్వహించిన డాక్టరేట్ కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2 ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ యూనివర్సిటి డైరెక్టర్ గోపికన్న సురేష్ బాబు చేతుల మీదిగా ఈ అరుదైన గౌరవాన్ని పొందాడు. గత కొన్నేండ్ల నుండి పేదలకు నిత్యవసర వస్తువులు, దుస్తులు, పేద విద్యార్థులకు పుస్తకాలు, మీటర్నిటీ లతో పాటు పేదింటి ఆడపడుచులకు పుస్తెమట్టెలు, పెళ్లికి కావాల్సిన సరుకులను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో సేవ చేసేందుకు మరింత ముందుకు వెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు భాస్కర్ గౌడ్ ను అభినందించారు.

# 'మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన రాచకొండ సిపి '



**ఎల్బీనగర్/ఆగస్టు 13 (వార్తప్రభ):**అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్స్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును రాచకొండ సిపి సుధీర్ బాబు మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో అందజేసారు. సీపీ ఆఫీస్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజు,వసంత కుమార్ గత కొంతకాలం క్రింద మరణించాడు.దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన రాజు కానిస్టేబుల్ కుటుంబానికి 8లక్షల చెక్కును, వసంత కుమార్ కానిస్టేబుల్ కుటుంబానికి 4.56 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బొత్స లక్కీ గురూ !

వైసీపీకి ఇటీవల ఎన్నికల్లో లభించిన భారీ ఓటమి తరువాత అన్నీ చేదు విషాద వార్తలే. వైసీపీకి లభించిన 11 ఎమ్మెల్యే సీట్లను బట్టి చూస్తే రానున్న అయిదేళ్ల పాటు ఏ ఎన్నికల్లోనూ ఒక్క ఎమ్మెల్సీ సీటు కానీ ఒక్క రాజ్యసభ ఎంపీ సీటు కానీ ఆశించలేని దుర్భర పరిస్థితి.అయితే ఓడి రెండు నెలలు కాలేదు. ఇంతలోనే వైసీపీకి సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు మాత్రం పెద్దల సభలో ఎమ్మెల్సీగా అవకాశం లభించినట్లు అయింది. విశాఖ ఎమ్మెల్సీకి జరుగుతున్న ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ కూటమి తరఫున ఎవరైనా అభ్యర్థిని నిలబెడితే గట్టి ఫైట్ జరిగేది. ఫిరాయింపులు కూడా భారీ ఎత్తున ఉండేవి.ఇక క్యాంప్ రాజకీయాలలో ఎంత ధనం పారాల్సి ఉంటుందో కూడా లెక్కే లేదు. కానీ ఇవేమీ లేకుండా టీడీపీ కూటమి పోటీ నుంచి తప్పుకుని బొత్సకు చాన్స్ ఇచ్చేసింది. దాంతో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నామినేషన్లకు గడువు ముగిసే వేళకు రెండే రెండు నామినేషన్లు దాఖలు అయినట్లుగా అధికారులు ప్రకటించారు.అందులో ఒకటి బొత్సది అయితే రెండవది ఇండిపెండెంట్ అభ్యర్థిగా షఫీ ఉల్లాది. దీంతో బొత్స ఎమ్మెల్సీగా ఎన్నిక అన్నది లాంచనం అని తేలిపోయింది. షఫీ ఉల్లాతోనే నామమాత్రం పోటీ ఉండొచ్చు. ఒకవేళ ఆయన నామినేషన్ ఉపసంహరించుకుంటే ఏకగ్రీవం కూడా కావచ్చు.ఏది ఏమైనా బొత్స వెరీ లక్కీ అని అంటున్నారు. వైసీపీ నుంచి బిగ్ షాట్స్ అందరూ ఓటమి పాలు అయ్యారు. ఆరున్నర పదులు దాటిన మాజీ మంత్రులు చాలా మంది అయితే ఇక రాజకీయం చాలు అని అనుకునే నేపథ్యం ఉంది. కానీ బొత్స రాజకీయం మాత్రం ఏ మాత్రం బ్రేకులు లేకుండా ఊపందుకోవడం అంటే బొత్స గ్రేట్ అనే అనుకోవాలి.ఇక ఆయన శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడి పదవిని కూడా కోరుతున్నారు అని టాక్ అయితే నడుస్తోంది. అదే నిజం అయితే ఆయనకు ఆ పదవి కట్టబెడితే బొత్సకు కేబినెట్ ర్యాంక్ దక్కుతుంది. మొత్తం మీద చూసూంటే 2027 డిసెంబర్ 8 వరకూ బొత్స ఎమ్మెల్సీ పదవికి ఎలాంటి ఢోకా లేదు. ఆ తరువాత ఏణ్ణర్థంలో ఎటూ సార్వత్రిక ఎన్నికలు ఉంటాయి కాబట్టి బొత్స ఓటమి బాధల నుంచి బయటకు వచ్చినట్లే. ఆయన రాజకీయ జీవితం కూడా కుదురుకున్నట్లే. వైసీపీలో ఎంతో మంది ఎమ్మెల్సీ సీటు ఆశిచినా కూడా బొత్సను జగన్ ఎంపిక చేయడంతోనే ఆయన రాజకీయ జాతకం మారింది అని అంటున్నారు. బొత్స లోక్ సభ సభ్యునిగా 1999 నుంచి 2004 దాకా బొబ్బిలి నుంచి కాంగ్రెస్ తరఫున పనిచేశారు. ఆ తరువాత ఆయన 2004 నుంచి 2012 దాకా వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిల మంత్రివర్గంలో కీలక మంత్రిత్వ శాఖలు చూసారు.2012 నుంచి 2014 దాకా ఆయన ఉమ్మడి ఏపీకి పీసీసీ చీఫ్ గా కూడా పనిచేసారు. 2014లో కాంగ్రెస్ నుంచి చీపురుపల్లి నుంచి అసెంబ్లీకి పోటీ చేసి అత్యధిక ఓట్లు తెచ్చుకున్న బొత్స ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీ వైపు మళ్లారు.అలా ఆయన వైసీపీలో చేరి 2019 నుంచి 2024 దాకా జగన్ కేబినెట్ లో కీలక మంత్రిగా కొనసాగారు. ఇపుడు మళ్లీ ఆయన పెద్దల సభకు వెళుతున్నారు. బొత్స రాజకీయ జీవితంలో కీలకమైన నాలుగు చట్ట సభలలో మూడింట అడుగు పెట్టినట్లు అయింది. ఒక్క రాజ్యసభ తప్ప ఆయన అన్ని చట్ట సభలలో ప్రవేశించిన ఘనతను కూడా దక్కించుకున్నారు. ఇక ఎమ్మెల్సీగా కొత్త జీవితాన్ని బొత్స ఏ విధంగా దూకుడుగా స్టార్ట్ చేయబోతున్నారో చూడాల్సిందే.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై డోనార్ సెల్ నందు కెనేరా నగర్, హైదరాబాద్ కు చెందిన గీత ,ఆనంద రావు మరియు కుటుంబసభ్యులు రూ. 1,01,116/–ల ను శ్రీ అమ్మవారి ఆలయం నందు జరుగు అన్నదానం నిమిత్తం ఆలయ అధికారులను మంగళవారం కలిసి అందజేశారు.ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## రామా నాయక్ ను సత్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర




**కనిగిరి ఆగస్టు 13 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తన సేవలు అందించి మంగళవారం బదిలీపై గుంటూరు వెళ్తున్న సీఐ రామానాయక్ ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, యాదవ శ్రీనివాసులు, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, గిడ్డయ్య యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

### సమాచార డైరెక్టర్ హిమాన్షు శుక్లా

**విజయవాడ, ఆగస్టు 13 (వార్తా ప్రభ)**: ప్రాంతీయ పత్రికల ఎడిటర్లు, రిపోర్టర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా ఐఏఎస్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సమాచార శాఖ కమీషనర్ కార్యాలయంలో పలువురు చిన్న పత్రికల ఎడిటర్లు కమీషనర్ను కలిశారు. ఈ సందర్భంగా వారు అక్రిడిటేషన్స్, చిన్న, మధ్యతరహా దిన, వార, పక్ష, మాస పత్రికలకు రిగ్యులర్ గా ప్రకటనలు, క్రొత్తగా ఎన్ప్యానల్మెంట్ కోసం నోటిఫికేషన్ విడుదల, ఇప్పటికే వెరిఫికేషన్ జరిగి పెండింగ్లో ఉన్న పత్రికల ఎన్ప్యానల్మెంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని, 2019 నుండి ఉన్న చిన్న పత్రికల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.




స్పందించిన డైరెక్టర్ వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతమన్నారు. రెగ్యులర్గా వస్తున్న పేపర్లు, మ్యాగజైన్ లకు తప్పని సరిగా న్యాయం జరుగుతుందన్నారు. అవసరమైతే మరలా త్వరలో జర్నలిస్ట్ యూనియన్స్, ఎడిటర్ల అసోసియేషన్స్తో సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. డైరెక్టర్ను కలిసిన వారిలో వల్లూరు ప్రసాద్ కుమార్ (అంతిమతీర్పు,), ఎన్. కోటేశ్వరరావు (కామన్ మాన్ వాయిస్), డి. నాగరాజు (పల్లె క్రాంతి), ఆర్. కోటేశ్వరరావు (వార్తా ప్రభ), జి. శివ నారాయణ (అమరావతి అపురూప), సురేష్ (మల్లెల వార్త), కే. విలియం జన్సాన్ (ఆంధ్ర వాలా), జి. హరి ప్రసాద్ (ధరణి), ఈ.పి.పి. కుమార్ (భారత శక్తి), సురేష్ (అనంత భూమి)తోపాటు పలువురు ఉన్నారు. .

## విజయవంతంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్

### ఫుల్ డ్రెస్ సన్నద్ధతను పరిశీలించిన రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో మంగళవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ విజయవంతమయ్యాయి.రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) ఎస్.సురేష్ కుమార్.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, ఏపీఎస్పీ డీఐజీ బి.రాజకుమారి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి రిహార్సల్స్ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి అడిషనల్ డీజీపీ (ఎఫ్ఏసీ), ఏపీఎస్పీ బెటాలియన్స్, ఐజీపీ (శాంతిభద్రతలు) సీహెచ్ శ్రీకాంత్ నోడల్ అధికారిగా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు పోలీస్ సమన్వయ అధికారిగా, ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రాష్ట్ర సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. ఏఎస్ఆర్ జిల్లా అడిషనల్ ఎస్పీ కె.ధీరజ్ పరేడ్ కమాండర్గా, ఏపీఎస్పీ 14వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్–ఇన్–కమాండ్గా, పరేడ్ అడ్జుటెంట్గా ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఆర్ఐ టి.ప్రభాకర్రావు వ్యవహరించనున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కవాతులో తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్పీ మూడో బెటాలియన్ (కాకినాడ), ఏపీఎస్పీ 11వ బెటాలియన్ (కడప), ఏపీఎస్పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఎన్సీసీ బాలురు, ఎన్సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, కడప, అనంతపురం, విశాఖపట్నం ఏపీఎస్పీ బెటాలియన్లతో పాటు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ పైప్బ్యాండ్, ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, పైప్ బ్యాండ్స్ బృందాలు పాల్గొననున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌరవ రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు తదితరులు హాజరుకానున్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి!

### తహసీల్దారు సారంగపాణి



**పొదలకూరు ఆగస్టు 13 (వార్తాప్రభ)** ఈ నెల 16వ తేది నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు సారంగపాణి ఒక ప్రకటన ద్వారా కోరారు.ప్రతి గ్రామంలోని సచివాలయాల్లో ఈ సదస్సులు జరుగుతాయని అన్నారు.ఈ రెవెన్యూ సదస్సులకు ప్రత్యేక అధికారిగా ఆర్ శోభన్ బాబు నియమితుల య్యారన్నారు.ప్రజలు భూ సమస్యలను అర్జీ రూపంలో ఇవ్వాలని కోరారు. అపరిష్కృతం కానీ భూ సమస్యలను సైతం ఈ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవచ్చన్నారు.సంబంధిత అధికారులు అర్జీలు స్వీకరించి వెంటనే తగు రశీదును ఇస్తారన్నారు.ఆగష్టు 16వ తేది సూరాయపాలెం, 17 న విరువూరు, 19 న మహ్మదాపురం, 20 న తాటిపర్తి, 21 న నల్లపాలెం, 22 న బత్తులపల్లి, 23 న వెలికింటపాలెం, 24 న నేదురుపల్లి, 27 న ప్రభగిరిపట్నం, 28 న బత్తులపల్లి, 29 న భోగసముద్రం, 30 న నావూరు, 31 న నందివాయి, అలాగే సెప్టెంబర్ 2 న అయ్యగారిపాలెం, 3 న కనపర్తి, 4 న ఆల్తుర్తి, 5 న ఆర్.వై.పాలెం, 6 న మొగళ్లూరు, 7 న గురవాయపాలెం, 9 న అంకుపల్లి, 10 న పులికల్లు, 11 న ఊచపల్లి, 12 న వావింటపర్తి, 13 న పార్లపల్లి, 14 న బిరదవోలు, 17 న మర్రిపల్లి, 18 న ఇనుకుర్తి, 19 న దేగపూడి, 20 న దేగపూడి, 20 న రాజుపాలెం, 21 న దుగ్గుంట 22 న దుగ్గుంట రాజుపాలెం 24 న ఊట్లపాలెం 25 న చాటగొట్ల 26 న తోడేరు 27 న మరుపూరు 28 న పొదలకూరు బిట్– 1,2, 3,4 సచివాలయాల పరిధిలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి ఆగస్టు 13 వార్తా ప్రభ ప్రతినిధి** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, ప్రతి పంచాయతీలో జాతీయ జెండాను ఎగురవేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆడంబరాలు, హంగు ఆర్భాటాలు లేకుండా ప్రజలకు మనం ఏమి చేయాలి అనే దృక్పథంతో ఉండాలని తెలిపారని, స్వయంకృషితో ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈ దేశం నాకు ఏమి చేసింది అనే దానికి బదులు నేను ఈ దేశానికి ఏమి చేశాను అనే విధంగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను ఈ తరం వారికి తెలియపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల్లో జాతీయత, జాతీయ నాయకుల గొప్పతనాన్ని వెలికి తీసేందుకు టీం ఉగ్ర, మరియు జనని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరు మండలాల్లో గల హైస్కూల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడే 3303 అడుగులు మువ్వన్నెల జెండా భారీ ఊరేగింపు

### దూండి రాకేశ్ ఆధ్వర్యంలో ముచ్చటగొలిపే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 14 వ తేదీ (నేడే)ఉ 9:30 గం లకు 3303 అడుగుల భారీ జెండాతో తిరంగ ర్యాలీ లేబర్ కాలని సితార సెంటర్ నుండి మొదలుకొని సొరంగం మీదుగా కొత్తపేట లోని కే బి ఎన్ కాలేజీ వరకు జరగనుందని నిర్వాహకులు దూండి రాకేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ ఎమ్ పి కేశినేని శి(చిన్ని) మరియు పశ్చిమ నియోజవర్గం శాసనసభ్యులు సుజనా చౌదరి హాజరవుతారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేశ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు,విద్యార్థులు పాల్గొననున్నారు.కావుననగర వాసులంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి దేశ సమైక్యత ను చాటి తిరంగ ర్యాలిని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నామని దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో ప్రతిఒక్కరు పాల్గొని మీ మీ దేశాభిభక్తి ని చాటుకోవాలని దూండి రాకేశ్ విజ్ఞప్తి చేశారు.



## దేవుని ఆశీస్సులు ఉంటే అంతా మంచే జరుగుతుంది



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేవుని ఆశీస్సులు ఉంటే అంతా మంచే జరుగుతుందని ఆయన ఆశీస్సులతోనే అన్ని పనులు సుసాధ్యమని,సీనియర్ వైసీపీ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా ఆయన స్వగృహంలో జరిగింది. దేవుని ఆశీస్సులతోనే అన్ని పనులు సుసాధ్యాలు అవుతాయనిప్రముఖ వ్యాపారవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ అన్నారు. భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్ నివాసంలో దేవదేవుడైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసునికళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవం సందర్భంగాఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నూతన గృహంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవంజరగడంతో తమ జన్మ ధన్యం అయిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని దైవచింతనకు కేటాయించాలని అన్నారు. దైవచింతన తరువాత మిగతాకార్యక్రమాలు ప్రారంభిస్తే ఆ పనులు అవుతాయని అన్నారు. కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉన్న కారణంగానే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్నినిర్వహించుకోవటం జరిగిందన్నారు. ఎంత ధనం ఉన్నప్పటికీ స్వామివారి కృపాకటాక్షాలులేకపోతే స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకునే అదృష్టం లభించదన్నారు.స్వామివారి కళ్యాణాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవటం తనఅదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని,రాష్ట్రం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలని, స్వామివారిని ప్రార్థించినట్లు ఆకులశ్రీనివాస్ కుమార్ తెలిపారు. వైఖానస సాంప్రదాయ పద్ధతిలో అర్చక స్వాములు అత్యంతభక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని సుమారు మూడు గంటల పాటునిర్వహించారు. అర్చకస్వాములు శ్రీనివాస్ కుమార్ దంపతులు, వారి కుటుంబ సభ్యులనుస్వామివారి ముందు కూర్చోబెట్టి తిరుమల తిరుపతి దేవస్థానములో నిర్వహించే విధంగాస్వామివారి కళ్యాణ మహెరీత్సవాన్ని వీరి చేత అత్యంత సాంప్రదాయ ప్రకారం స్వామివారికళ్యాణం కమనీయంగా చేయించారు. శ్రీనివాస కళ్యాణం ఉత్సవాన్ని తిలకించడానికిపలువురు ప్రముఖులు భక్తులు తరలి రావడం జరిగింది.కాగా హితులు సన్నిహితులకు పలురకాల పసందైన అల్పాహారం ఏర్పాటు చేశారు.

## నిమ్రా ఫార్మసీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని జూపూడి నిమ్రా ఫార్మసీ కళాశాలలో మంగళవారం నాడు 2018–2024 సంవత్సరంలో ఫార్మా డీ పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైన నారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ డిగ్రీని పూర్తి చేసిన తర్వాత ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే నైపుణ్యతతో కూడిన విద్యను నేర్చుకోవాలని దానివల్ల మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు.మంచి ఉద్యోగాలను సంపాదించడం వలన వారి కలను సాకారం చేసుకున్న వారు అవుతారని ప్రిన్సిపల్ డాక్టర్ జనార్దన్ తెలిపారు. అనంతరం కళాశాలలో ఫార్మా డీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోలా రాజరాజేశ్వరి,సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు అందరు గుర్తింపు కార్డులు తీసుకోవాలి



**పెనుగంచిప్రోలు ఆగస్టు 13 (వార్తప్రభ)**మండల వ్యవసాయఅధికారి కార్యాలయంలో మండలంలోనీ వీఆర్వోలు, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు .మండలంలో ఉన్న అన్ని గ్రామాల రైతులందరూ కౌలురైతు గుర్తింపు కార్డులు తీసుకోవాల్సిందిగా కౌలురైతు గుర్తింపు కార్డుల అవసరాలు ఉపయోగాలు గురించి వివరించారు. కౌలు రైతు గుర్తింపు దారులు ఉపయోగాలపై గ్రామాలలో విస్తృత పరిచయ ప్రచారం చేయవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ భాస్కర్ రావు ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జనార్ధన రావు, మండల ఏఎస్ఓ ఉపేందర్ రావు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


# ఇంటింటికి కుళాయి సర్వే పరిశీలన

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటింటికీ కుళాయి, "డ్రింక్ ఫ్రమ్ టాప్"అంశంపై విజయవాడ నగరపాలక సంస్థ సోమవారం నుండి ఇంటింటి సర్వే నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం గాంధీనగర్ లో ఇంటింటికీ కుళాయి కి జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. సర్వే చేస్తున్న అడ్మిన్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు సర్వే చేసిన అంశాలపై నివేదికను సమగ్రంగా పొందుపరచాలని తగు సూచనలు సూచించారు. ఇంటింటికి కుళాయి అనే నేపథ్యంతో జరుగుతున్న ఈ సర్వేలో ప్రతి అసెస్మెంట్ కి ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి, ప్రతి కనెక్షన్ కి ఎన్ని ఇళ్ళు ఉన్నాయి, అను అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత యాప్ లో నమోదు చేస్తున్నారు. ఈవారం చివరికల్లా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 2,17,083 అసెస్మెంట్ లకు సర్వే ని పూర్తి చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రీనివాస్, అడ్మిన్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు



**కనిగిరి ఆగస్టు 13 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ సీసీ రోడ్లకు 5 కోట్లు మంజూరు చేసినందుకు మంగళవారం మండల టిడిపి నాయకులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విత్ సిసి రోడ్ వేయించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించారని పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, పామూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి నాయకులు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సారథికి వినతి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):-** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమాచార మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ఇబ్రహీంపట్నం పాత్రికేయులు వినతిపత్రం సమర్పించారు. పవిత్ర సంగమం పరిశీలించేందుకు మంగళవారం ఇక్కడికి విచ్చేసిన మంత్రులు పార్థసారథి, ఆనం రామనారాయణ రెడ్డిని పాత్రికేయులు కలిశారు. జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సారథి ఇప్పటికే జర్నలిస్టులకు గృహాలు నిర్మించే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. సీఎం జర్నలిస్టులకు గృహాలు నిర్మించేందుకు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఏపీ ఎంపీఏ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE
CIVIL JUDGE (JUNIOR DIVISION),
AT VUYYURU
O.S. No. 94/2022

Between:-
Uppuluri Satish Babu ... Plaintiff
And
Thamavarapu Lakshmi ... Defendant

Defendant :-
Thamavarapu Lakshmi,
W/o. Guru Murthy, Hindu,
Aged About 50 Years, Business,
R/o. D.No. 13-8/4, Raavi Vari Street,
Manikantha Nagar, 4th Line,
Opp : Pappula Millu Road,
Kanuru Village, Vijayawada,
N.T.R. District.

పై నెంబరు O.S. No. 94/2024 లో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా సదరు సమన్లు త్రిప్పి పంపియున్నారు. కావున మీ హాజరు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ నిమిత్తం కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున ప్రతివాది అయిన మీరు ది. 10-10-2024వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు స్వయముగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని పై తెల్పిన కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.

**వాయిదా తేది : 10-10-2024న**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
**టి. చంటిబాబు**
అడ్వకేట్ అండ్ నోటరీ
కాటూరు రోడ్డు, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.
సెల్ నెం. 9393534130.
ఉయ్యూరు,
ది. 13-08-2024


# నగ్నసత్యాలు




ఉదయించే సూర్యుని
ఉద్యమించే యోధున్ని
ఎవరూ ఆపలేరు
గర్జించే సింహాన్ని
వాదించే మూరు?న్ని
కఠినమైన హృదయాన్ని
ఎవరూ మార్చలేరు
ఊసరవెల్లి నైజాన్ని
మితిమీరిన భారాన్ని
క్షమించరాని నేరాన్ని
ఎవరూ ఓపలేరు
నమ్మక ద్రోహాన్ని
కదిలిపోవు కాలాన్ని
అమ్మ లేని గృహాన్ని
ఎవరూ పూడ్చలేరు
నాన్న లేని స్థానాన్ని

**-గద్వాల సోమన్న**
9966414580

# సర్వజన ఆసుపత్రిలో బెడ్ల కొరత!!!

## కఠిక నేల, బెంచీలపై చికిత్స పొందుతున్న రోగులు!!!



**మచిలీపట్నం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా సర్వజన ఆసుపత్రిలో రోగులకు మంచాలు లేక బెంచీల పై చికిత్స పొందుతున్న హృదయ విదారక దృశ్యం మచిలీపట్నం మంగళవారం ప్రభుత్వాసుపత్రిలో చోటుచేసుకుంది. పేదవారికి వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. రోజు రోజుకి ప్రభుత్వ ఆసుపత్రి పై పేదవాడికి నమ్మకం సన్నగిల్లుతోంది అనడంలో సందేహమే లేదు. జిల్లా ఆసుపత్రి నుండి సర్వజన మెడికల్ ఆసుపత్రిగా అభివృద్ధి చెందిన ఆసుపత్రి సిబ్బంది పనితీరు మారడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనరని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం రోగులకు బెడ్ సదుపాయం కూడా తగినంత లేకపోవడం శోచనీయం. ప్రజలు వాతావరణం మార్పులు, కలుషిత త్రాగునీరు, కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల రోగాల బారిన పడుతున్నారు. రోగాలు వచ్చిన వెంటనే పేద ప్రజలు కొంతమంది చికిత్స కోసం జిల్లా సర్వజన ఆసుపత్రికి పరుగులు తీస్తారు కానీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సర్వజన ఆసుపత్రిగా రూపాంతరం చెందిన ఆసుపత్రి యొక్క రూపురేఖలు మారినా, గత ప్రభుత్వం నుంచి తెలుగుదేశం ప్రభుత్వం కు పరిపాలన మారినా, ఆసుపత్రి మౌలిక సదుపాయాలలో ఎటువంటి మార్పు లేకపోవడం రోగులను తీవ్రంగా వేధిస్తోంది. నగరంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. మౌలిక సదుపాయాలు లేక రోగులకు సరైన సమయంలో చికిత్స అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స చేయించుకోవడానికి కనీసం బెడ్లు సదుపాయం కూడా లేక ఫ్లోర్ మీద పడుకుని చికిత్స పొందవలసిందిగా నర్సులు, డాక్టర్లు సూచిస్తున్నారు. ఫ్లోర్ మీద పడుకొని చికిత్స చేయించుకుంటానికి ఇబ్బంది ఉంటే రోజు ఇంటి నుండి ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందవలసిందిగా డాక్టర్లు, నర్సులు రోగులకు సూచిస్తున్నారు. జిల్లా అధికారి కలెక్టర్ సర్వజన ఆస్పత్రిలో రోగులకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశామని పత్రిక ముఖంగా ప్రకటనలకే పరిమితం అవుతుంది. కృష్ణా జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి రోగులు, మహిళలు, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అనేక సందర్భాలలో అధికారులకు సూచించారు. కొల్లు రవీంద్ర సూచనలను ఆసుపత్రి సిబ్బంది బేఖాతర చేస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో అధికారుల తనిఖీ లేక పోవడంతో సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతోంది. రోగులు బల్లల మీద ఫ్లోర్ల మీద చికిత్స పొందుతూ తీవ్ర ఇబ్బంది పడుతున్నరని కుటుంబ సభ్యులు, రోగి బంధువులు వాపోతున్నారు. నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం సర్వజన ఆసుపత్రి మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, ఆసుపత్రి సిబ్బందిపై తనిఖీ నిర్వహించాలని రోగులకు సరైన వసతులు,మంచాలు, ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# దసరాకు నవ హారతులు సిద్ధం

**కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతుల పునరుద్ధరణ**
**ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పవిత్ర సంగమం**
**రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి.**





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 12(వార్తా ప్రభ ప్రతినిధి):-** కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం వద్ద నవ హారతులను పునరుద్ధరిస్తామని దేవాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఫెర్రీ ఘాట్ సమీపంలోని పవిత్ర సంగమం ప్రాంతంలో నవహారతులను పునరుద్ధరించాలన్న సీఎం ఆదేశాలతో మంత్రుల బృందం మంగళవారం పవిత్ర సంగంను పరిశీలించి, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నవహారతులను 30 నుండి 45 రోజుల లక్ష్యంగా నిర్ణయించుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పవిత్ర సంగమం ప్రాంత విశిష్టతను చెడగొట్టిందన్నారు. నిత్యం ఇక్కడ కృష్ణమ్మకు ఇచ్చే జలహారతులను కూడా నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ముందు వరకు హారతులు కొనసాగాయని, నిత్యం వేలాదిమంది హారతి కార్యక్రమానికి హజరయ్యేవారని గుర్తుచేశారు. పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేందంగా తీర్చిదిద్దడానికి ఈ ప్రాంతంలో 50 ఎకరాలు సేకరించి ఒక దేవాలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. అలాగే పర్యాటకానికి పెద్ద పీట వేస్తూ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నదికి ఆవల వైపు ఉన్న లంక భూములను కూడా సేకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే ప్రకాశం బ్యారేజీ నుండి పవిత్ర సంగమం వరకు బోట్ షికార్, స్పీడ్ బోట్ వంటి ఏర్పాట్లు చేయలని సంకల్పించామన్నారు. వైదిక కమిటీ సభ్యులతో చర్చించి ఏ ఆలయం కట్టాలనే దానిపై ఒక నిర్ణయానికి వస్తామన్నారు. పవిత్ర సంగమం ఎప్పుడూ భక్తులతో, పర్యాటకులతో కిటకిటలాడేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. హరతుల నిర్వహణకు నెలకు రూ. 11 లక్షల వరకు ఖర్చు అవుతుందని దాతల సహకారం కూడా తీసుకుంటామన్నారు. మరోసారి కమిటీ సభ్యులు సమావేశమై పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పవిత్ర సంగమం ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అన్ని శాఖల సహకారం తీసుకుంటున్నామని, ప్రధానంగా సీఆర్డిఏ నుండి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్ మెంట్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు. కృష్ణమ్మకు ఇచ్చే నవహారతులతో మన రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని ఆకాంక్షించారు. 2019కి ముందు నిత్యం నవ హారతుల కార్యక్రమం జరిపామని, గత ఐదేళ్ల పాలనలో ఈ కార్యక్రమం నిలిపివేసారని, సీఎం చంద్రబాబు ఆదేశాలతో పునరుద్ధరణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పవిత్ర సంగమం ప్రాంతంను రాష్ట్రంలోనే ఐకానిక్ ప్రాంతంగా మార్చడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి అన్నారు. నిత్య హారతులతోపాటు, ఒక ఆలయ నిర్మాణం చేస్తే ఈ ప్రాంతం ఆధ్యాత్మికంగా భాసిల్లుతుందన్నారు. అలాగే పర్యాటకుల కోసం వారిలో ఆహ్లాదాన్ని నింపి విహార యాత్రగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. భక్తులకు, పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారుముందుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఆలయ అధికారులు, ఇరిగేషన్, సీఆర్డీఏ, ఆర్ అండ్ బి, ట్రాన్స్ కో, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రుల బృందం హైవే నుండి ఘాట్ వరకు ఉన్న రహదారికి పూర్తి స్థాయిలో మరమత్తులు అవసరమని, అక్కడి నుండే లైటింగ్ కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. నిధుల సమస్య లేకుండా చూస్తామని పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. నవ హారతుల సమయంలో భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా వాఖ్యాత, భక్తి గీతాలు ఏర్పాటు చేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం, పోలీసుల పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఉండేలా చూడాలని మంత్రుల బృందం ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, తిరువూరు ఆర్ డి ఓ మాధవి, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ , శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంల ఈవో కెఎస్. రమారావు, ఇరిగేషన్ కృష్ణారావు, దేవస్థానం ఈ ఈ లు ఎల్. రమ, కోటేశ్వరరావు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ బి. రమ్యకీర్తన, డిసిపి వెస్ట్ హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అందరి బాధ్యత




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 13(వార్తా ప్రభ ప్రతినిధి):-** మున్సిపాలిటీ కొండపల్లి పరిధిలో కృష్ణ చేతన్ స్కూల్ లో హార్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జాతీయ జెండాలను బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణ మోహన్ మాట్లాడుతూ జాతీయ జెండాను గతంలో ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే ఎగురవేసే పరిమితి మాత్రమే ఉండేదని,కేంద్రప్రభుత్వం అందరికీ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేసుకునే అవకాశాన్నీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల్పించారన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్యం ఎందరో మహానుభావులు, యోధులు చేసిన పోరాటాలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. లక్షల మంది దేశభక్తులు స్వాతంత్ర్య పోరాటంలో చేసిన ప్రాణత్యాగం ఫలితం ఈ స్వేచ్ఛా స్వాతంత్రాలు మనం వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు చల్లా ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి కరకుమల్లి సత్యవతి,జిల్లా మహిళా మోర్చ కోశాధికారి తమ్మినేని మాధురి, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ యాత్ర



**వలిగొండ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతిని**పట్టణ కేంద్రంలో హర్ ఘర్ తిరంగాలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో భారతీయ జనతా యువమోర్చా 60 అడుగుల భారీ మూడు రంగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శుద్ధికరణ చేసి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా మండల ఇంచార్జ్ మేకల పాండు,బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి,అసెంబ్లీ కోకన్వీనర్ రాచకొండ కృష్ణ,కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,పాక పుల్లయ్య,మండల ఉపాధ్యక్షుడు దయ్యాల వెంకటేశం,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి,మండల కార్యదర్శి మందుల నాగరాజ్,ఎదురుగట్ల వెంకటేశం,మైసొల్ల మత్స్యగిరి,కోశాధికారి అప్పిశెట్టి సంతోష్,మందడి రంజిత్ రెడ్డి,కొత్త రామచందర్,వెలిమినేటి వెంకటేశం,పల్లెర్ల నరసింహ,రేగురి అమరేందర్,బుంగమట్ల మహేష్,దంతూరి అరుణ్,మైసొల్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల జాతీయ జెండాకు నిర్వహణ గ్రహణం



**తొర్రూర్ ఆగస్టు 13 (వార్తా ప్రభ)** పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జడ్పీ ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి నిర్వహణ కమిటీ పేరుతో లక్షల్లో నిధులు సేకరించి, 100 ఫీట్ల జాతీయ జెండాను ఏర్పరిచి, జెండా చినిగినా కూడా పట్టించుకోకపోవడంతో చర్చనీయాంశంగా మారింది. లక్షల్లో వసూలు చేసి లక్షణంగా గాలికి వదిలేయడంతో, జాతీయ జెండా అవమానానికి గురికాక తప్పలేదని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. స్వాతంత్ర దినోత్సవం సంతరిస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితులు జాతీయ జెండాకు రావడం దౌర్భాగ్యం. ఆనాడు జెండా నిర్వహణ కమిటీ కి బాధ్యత వహించిన వ్యక్తులు, జెండా వైపు తొంగి చూడకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి అండదండలతో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా, ఇష్టారాజ్యంగా 100 అడుగుల జాతీయ జెండాను నిర్మించి, "పేరు పెద్ద ఊరు దిబ్బగా"మార్చడం గమనార్హం. జెండాను బాధ్యతగా నిర్మించి, పర్యవేక్షణ మరిచిన నిర్వహణ కమిటీ పై, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు . జెండా నిర్మాణ పేరుతో లక్షల్లో నిధులు సమీకరించి, ఆచరణలో హాలసత్వం వహించడం, విశేషం. ప్రభుత్వ స్కూల్లో జాతీయ జెండాను నిర్మించి పర్యవేక్షణ విస్మరించిన వారే హైకోర్టు ఆశ్రయించి ప్రభుత్వ ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వడం హాస్యస్పదంగా మారింది. బాధ్యత మరిచిన వ్యక్తులే, "ఉట్టికేగలేనమ్మ ఆకాశానికి ఎగురుతానన్న చందంగా"వీళ్ళ తీరు ఉండడం విశేషం. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, విచారణ చేపట్టి, 100 అడుగుల జెండా నిర్మాణానికి, సంబంధించి వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి, జాతీయ జెండాను, అవమానానికి గురిచేసిన కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు విశ్వసిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నందు న్యాయ విజ్ఞాన సదస్సు





**జగ్గయ్యపేట ఆగస్టు 13 (వార్తప్రభ)**మండల లీగల్ సర్వీస్ అథారిటీ జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు చైర్మన్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జగ్గయ్యపేట వారు యం. శోబారాణి మాట్లాడుతూ మానసిక వికలాంగులు మరియు మానసిక రుగ్మత ఉన్న వారిని చిన్నచూపు చూడకూడదని వారి వారి పట్ల స్నేహ దృక్పథంతో ఉండాలని మరియు వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా తగు రక్షణ మరియు సేవా కార్యక్రమాలు చేపెడతామని తెలిపారు. జగ్గయ్యపేట నందు ఎవరైనా మానసికంగా బాధపడుతున్న మానసిక రుగ్మతతో ఉన్నవారు ఎవరైనా ఎటువంటి సాయంమైనా జగ్గయ్యపేట లో ఉన్న మండల న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించవలసినదిగా తెలియజేసినారు. మరియు ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ వేడి నీటిని తాగాలని తెలిపారు, వికలాంగులకు వారి హక్కులకుగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, దాసరి నాగేశ్వరావు, ఎం విజయ కుమారి మరియు మన్నెం మురళి, తదితరులు పాల్గొన్నారు.

# తాటి వనంలో చెట్లపై పుస్తక ఆవిష్కరణ



**వలిగొండ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని రెడ్లరేపాక గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జూలూరి గౌరీ శంకర్ రాసిన పుస్తకం మంగళవారం గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి ప్రముఖ రచయిత కవి మాజీ బీసీ కమిషనర్ సభ్యులు గౌరీ శంకర్ రాసిన పుస్తకాన్ని తాటి వనంలో గీత కార్మికులు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గీత కార్మికుల అధ్యక్షులు మాట్లాడుతూ..చట్టసభల్లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ పై పోరు మా వాటా మాకే కావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు మార్క సత్యనారాయణ గౌడ్,దంతూరి రఘునాథన్,బిక్షపతి,జువ్వగాని సుమన్,శ్రీనివాస్,బంధారపు సత్యనారాయణ,దంతూరి శంకర్,బందారపు కుమార్,బద్దం రవిశంకర్,కొండం అశ్విన్,బంధారపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## "పి హెచ్ సిఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం" డాక్టర్ ప్రవీణ్ కుమార్




**అడ్డగూడూరు: ఆగస్టు 13 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మంగమ్మ గూడెం గురుకుల పాఠశాలలో మంగళవారం అడ్డగూడూరు డా. జి. ప్రవీణ్ కుమార్ , ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయగా జ్వరాలు, ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని తెలిపారు. వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి ముఖ్యమైన సమాచారం అందించి, వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమ,ఎంపీ హెచ్ ఎస్. సరోజన, ఎం పి హెచ్ ఎ ఎం. మారియా రాణి, యం యల్ హెచ్ పి, ఎం. మౌనిక, ఆశా వర్కర్లు , తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పనులు పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు



**జగ్గయ్యపేట ఆగస్టు 13 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురామ్ మంగళవారం జగ్గయ్యపేటలో కమలా థియేటర్ సెంటర్ నందు 15వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు సంబంధించిన పనులను అధికారులు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూఈ నెల 15వ తారీఖు అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా పునఃప్రారంభిస్తామనిపేదవాడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమనిపేదల కోసం తెదేపా ప్రభుత్వం ప్రారంభించిన అన్నక్యాంటీన్లను వైకాపా ప్రభుత్వం మూసేసి వారి పొట్ట కొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైనేని రాధా, కొర్రకూటి సైదులు, జంగా నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్మగ్లింగ్ గుట్టును చేదించిన జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో

**జగ్గయ్యపేట ఆగస్టు 13 (వార్తప్రభ)**స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ వద్ద నేషనల్ హైవే 65 పై మంగళవారం జరిపిన వాహన సోదాలలో తెలంగాణ రాష్ట్రంలోని కోదాడ పట్టణం నుండి ద్విచక్ర వాహనం లోపల సీటు క్రింద మరియు సైడ్ ప్యానల్స్ లోపల, డూమ్ లోపల రహస్యంగా అమర్చి తెలంగాణ రాష్ట్రం నుంచి సుంకం చెల్లించని అక్రమమద్యాన్ని తెలివిగా రవాణా చేస్తున్న స్మగ్లర్ ను జగ్గయ్యపేట స్పెషల్ ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు అత్యంత చాకచక్యంగా పట్టుకోవటం జరిగింది. కోదాడ మండలం దోరకుంట గ్రామమునకు చెందిన సీమ్మసర్తి రాజు అనే వ్యక్తి మొత్తం 200 మద్యం బాటిల్స్ ని ద్విచక్ర వాహనంలో పైకి కనపడకుండా రహస్యంగా అమర్చి నందిగామ మండలం అనాసాగరం గ్రామమునకు చెందిన పెద్దమల్ల నరసింహారావు అనే బెల్ట్ షాప్ నిర్వాహకునకు సరఫరా చేయుటకు తీసుకుని వెళు



ృతున్నట్లు దర్యాప్తులో తేలింది. కేసు తదుపరి విచారణలో భాగంగా అనాసాగరానికి చెందిన బెల్ట్ షాపు నిర్వాహకుడు పెద్దమల్ల నరసింహారావును స్థానిక జగ్గయ్యపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోనికి తీసుకోవడం జరిగింది. ఈ కేసులో మొత్తం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 200 మద్యం సీసాలను , ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ విధంగా ఇతర రాష్ట్రాల నుండి సుంకం చెల్లించని మద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గయ్యపేట స్పెషల్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వాలి,గురుకులాలు అభివృద్ధి చేయాలి...

### బీసీ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**వలిగొండ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి సమస్యలు గురుకులాల అభివృద్ధి వెనుకబడిన తరగతుల విద్యా వైద్య రాజకీయ అభివృద్ధి కోసం నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ..విద్యార్థులకు రావాల్సిన 7,000 కోట్ల బకాయిలను విడుదల చేసి గురుకులాలు అభివృద్ధి చేయాలి గురుకుల పాఠశాలలో పిల్లలు చచ్చిపోతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు ఎమ్మెల్యే,ఎంపీలు,మంత్రుల పిల్లలు చచ్చిపోతే ఇలానే మౌనంగా ఉంటారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుంటే రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు.60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీ,జడ్పిటిసిలు అయితే గిట్ల ఓర్వలేరా హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు,తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి ఉడికించి కొట్టింది మరువకురి మల్లాది కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్టంలో సమగ్ర కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు.మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని రాహుల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని అన్నారు.ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.అవసరమైతే కులగణన విధివిధానాల కోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.ఏది ఏమైనా..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు.ఈ సమావేశంలో గొలుసుల మధు,వైష్ణవి,మహేష్, విఘ్నేశ్వరి,సంధ్య,మారుతి,భాస్కర్,ఉమాదేవి, వాసు,తదితరులు పాల్గొన్నారు.

# నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

- ఉచిత మందులు అందజేసిన ఎమ్మెల్యే కె. పి వివేకానంద
- డిజిటల్ మీడియా ఛానల్ లోగో ఆవిష్కరణ




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 13 (వార్తాప్రభ)** : సామాన్యులకు కార్పోరేట్ వైద్యసేవలు అందించడంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద అన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ జన్మదినం



పురస్కరించుకొని సూరారం కాలనీలోని శ్రీ కళ్యాణ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సియంఆర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తో పాటు వైద్య సేవలు పొందిన వారికి



ఉచిత మందులు అందజేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా టీవి డిజిటల్ చానల్ లోగోను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోగులపాటి కృష్ణమోహన్ స్థాపించిన నా ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు మరిన్ని సేవలు అందాలని ఆకాంక్షించారు. జర్నలిజంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న గోగులపాటి కృష్ణమోహన్ నేతృత్వంలో స్థాపించిన నాటీవీ ద్వారా ప్రజలకు మెరుగైన సమాచారం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ నాటివి కి శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధీర్ మంకాల మాట్లాడుతూ నా టీవి సమాజానికి మెరుగైన సమాచారం అందిస్తూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అభిప్రాయం వ్యకం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు నా ఫౌండేషన్, నా టీవీ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సాహిత్యస్య వికాసాయ, రక్షణాయ చ సంస్కృతేఃఐ సామాజిక హితార్థాయ, నా సంస్థా వర్తతే చిరంఎఐ అనే శ్లోకం ఆధారంగా సాహిత్య వికాసం సామాజిక శ్రేయస్సు, సాంస్కృతిక పరిరక్షణ ధ్యేయంగా నా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇక మీడియా రంగంలో తనకున్న పాతికేళ్ల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యకు పరిష్కారానికి వారధిగా ఉండాలనే సత్ సంకల్పంతో డిజిటల్ మీడియా వేదికగా నా టీవీని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇక వైద్య ఆరోగ్య శిబిరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి గల ప్రధాన కారణం దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సేవా కేంద్రాలుగా కూడా ప్రజల్లోకి వెళ్లాలనే సంకల్పంతో రామాలయంలో ఈ వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంచంద్రారెడ్డి, నందగోపాల్, వెంకటేష్, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారుడు రమేష్ సర్వేపల్లి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు సుబ్రమణ్య స్వామి హరి రాఘవేంద్ర శ్రీధరాచార్యులు సురేష్ శర్మ, హనుమంతరాయ శర్మతో పాటు సియంఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ సుమ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ్ ప్రభృతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోగి ఇంట్లో ఏసీబీ సోదాలు

### అగ్రిగోల్డ్ భూముల కేసులో మాజీ మంత్రి జోగి తనయుడు రాజీవ్ అరెస్టు

### అరెస్టయిన రాజీవ్ ను గొల్లపూడి ఏసీబీ కార్యాలయానికి తరలించిన అధికారులు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 13(వార్తా ప్రభ ప్రతినిధి):-** అగ్రిగోల్డ్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ ను ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డులోని జోగి నివాసానికి తెల్లవారుజామున నాలుగు గంటలకే ఏసీబీ అధికారులు చేరుకున్నారు. ఐదు గంటలకు నివాసం లోనికి వెళ్లిన 15 మంది ఏసీబీ అధికారులు నాలుగున్నర గంటల పాటు విస్తృత సోదాలు చేశారు. కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్న అనంతరం జోగి తనయుడు రాజీవ్ ను అదుపులోకి తీసుకుని గొల్లపూడిలోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. అంబాపురంలోని అగ్రి గోల్డ్ భూ వ్యవహారంలో రాజీవ్ తో పాటు మరో ఎనిమిది మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది. సీఐడీ జప్తులో ఉన్న అగ్రి గోల్డ్ భూములను కొనుగోలు చేసి విక్రయించినట్లు సీఐడీ గుర్తించింది. భూముల లావాదేవీల కేసులో జోగి రాజీవ్ ఏ – 1గా జోగి రమేష్ బాబాయ్ జోగి వెంకటేశ్వరరావు ఏ – 2గా చేర్చారు. 420, 409, 467, 471, 120 (బీ), 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రాజీవ్ ను అరెస్టు చేసి కారులో ఎక్కిస్తున్న క్రమంలో జోగి అనుచరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అరెస్టయిన జోగి రాజీవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు.



**తప్పు చేశామని నిరూపిస్తే ఉరేసుకుంటాం : జోగి రమేష్** అగ్రిగోల్డ్ భూముల లావాదేవీల వ్యవహారంలో తాము తప్పు చేశామని నిరూపిస్తే ఉరేసుకుంటామని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. తనయుడు రాజీవ్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి తరలిస్తున్న క్రమంలో ఆయన నివాసం ఎదుట రోడ్డుపై మీడియాతో భావోద్వేగంతో మాట్లాడారు. కక్ష ఉంటే తనపై తీర్చుకోవాలని, అభంశుభం తెలియని తన కుమారుడిని అన్యాయంగా అరెస్టు చేయడం తగదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం బలహీన వర్గాలను వేధిస్తుందన్నారు

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సమత డిగ్రీ కళాశాలలో వ్యాచారచన పోటీలు

### కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి




**తొర్రూర్ ఆగస్ట్ 13 (వార్తా ప్రభ)**హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమతా డిగ్రీ కళాశాలలో ఎన్ఎన్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీ సాంస్కృతిక పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అతి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ అండ్ కారస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని నైపుణ్యత కలిగి ఉండాలని, కళా రంగంలో రాణించాలని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకుంటూ కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి .వెంకన్న అధ్యక్షత ఆధ్వర్యంలో ఆంగ్ల అధ్యాపకులు విశ్వాస్ రెడ్డి తెలుగు అధ్యాపకులు వెంకన్న, పొలిటికల్ అధ్యాపకులు రాజు, న్యాయ నిర్ణీతగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళన వెంటనే చేపట్టాలి...

- సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు




**వలిగొండ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండలం దేవి శ్రీ గార్డెన్ లో మండల కౌన్సిల్ సమావేశం పులిపల్పుల మల్లేశం అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ..మూసి ప్రక్షాళన వెంటనే చేపట్టాలని అనేక సంవత్సరాలుగా మూసి ప్రక్షాళన చేపట్టాలని పార్టీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారు తక్షణమే మూసి ప్రక్షాళన చేపట్టాలని అన్నారు.గంధ మల్ల రిజర్వాయర్,ద్వారా తాగునీరు,సాగునీరు అందించాలని అన్నారు.బునాదిగాని కాలువ,భీమలింగ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేసి ఇక్కడి రైతంగానికి సాగునీరు అందించాలని అన్నారు.రైతు రుణమాఫీ అర్హులైన రైతులందరికీ అదేవిధంగా వ్యవసాయ రుణాల కోసం బ్యాంకులో ఆభరణాలు తాకట్టుపెట్టి అప్పు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఇచ్చిన పేదలకు ఇండ్లు కట్టిస్తానని ఏదైతే అన్నారు.వాటిని వెంటనే అమలు చేయాలని అన్నారు. వలిగొండ మూసి వంతెన పై రోడ్డు మరమ్మతులు తక్షణమే చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్,మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, మండల్ కాన్సిల్ సభ్యులు ఎలగందు అంజయ్య,స లిగంజి వీరాస్వామి, బాలగొని సత్యనారాయణ,మచ లక్ష్మీనారాయణ,సల్వాద్రి రవీందర్,ఎల్లంకి మహేష్, బొడిగె సుదర్శన్,సుద్దాల సాయికుమార్,నరిగె యాదయ్య,కట్ల యాదగిరి, నార్కట్పల్లి మత్స్యగిరి,మేడి దేవేందర్,అంబటి అంజయ్య, కొయ్యగురు రామ్మోల్లు, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్ సీల్లో డీఎంఅండ్ హెచ్ వో తనిఖీలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని మంగళవారం తనిఖీ చేశారు. కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కాన్పులు, ఈ నెలలో కాన్పులు అయ్యే గర్భిణుల జాబితా, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల వార్డులో ప్రసవించిన బాలింతను అక్కడ అందుకున్న సేవలపై ఆరా తీశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో జరిగే కాన్పుల స్థితిని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ టి.సుమంత్, డాక్టర్ శిరీష, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనిగండ్లపాడులో త్రాగునీటి సమస్య

**పెనుగంచిప్రోలు ఆగస్టు 13 (వార్తప్రభ)**మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో గత వారం రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. వాటర్ రాకపోవడంతో మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి త్రాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలు తగ్గి మళ్ళీ ఎండలు మండుతుండడంతో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందికి గురికావాల్సి వస్తుంది. కనుక తప్పక అధికారులు స్పందించి,ఆలస్యం చేయక త్వరితగతిన సమస్యను పరిష్కరించలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# మండల కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్ వారోత్సవాలు..

- 7వ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్




**వికారాబాద్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పరిగి నియోజకవర్గం, పూడూరు, మండల్ మిట్ట కంకల్ గ్రామం లో మండల కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్ వారోత్సవాల సందర్భంగా 7వ రోజు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర జేబీసీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ వాగ్దానం చేసిన విధంగా 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, అదేవిధంగా బీసీల కులాల గణన చేపట్టి చట్టసభల్లోను అన్నింట రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మండల్ కమిషన్ చైర్మన్ బీపీ మండల్ చేసిన సిఫారసులు 40 ని కూడా వెంటనే అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 42 శాతం రిజర్వేషన్ వచ్చేవరకు లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగనివ్వమని ప్రభుత్వానికి హెచ్చరించారు. అందరూ వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీలుగా జెడ్పిటిసి, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు అన్నింట పోటీ చేయాలని బిసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ముఖ్యంగా అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటాలు చేయాలని, తప్పని పరిస్థితుల్లో వీధి పోరాటాలకు కూడా దిగాలని జిల్లా, మండలాలలో విజ్ఞప్తులను ఎమ్మార్వో కలెక్టర్లు కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. బీసీల ఐకమత్యమే మహాబలం మన ధైర్యమే మనకు అండ మన ఓటు మనం వేసుకుంటే అధికారమే మన హస్త గతమవుతుందన్నారు. ఈ అగ్రవర్ణాలు మనకు ఎప్పుడూ న్యాయం చేయవు, అడుక్కుంటే అధికారం రానేరాదు, మనం పోరాడాలి, గెలుపు కోసం పోరాడాలి, గెలుచుకొని అధికారం హస్తగతం చేసుకోవాలన్నారు. అప్పుడే మన బీసీల అందరికీ న్యాయం జరుగుతుందనీ, ఎస్సీలు, ఎస్టీలకంటే ఘోరమైన నిరుపేదలు ఉన్న మన బీసీలు అభివృద్ధి చెందాలంటే మనం ఎంతో చేయాల్సిన అవసరం ఉందనీ, పోరాటమే ఏకైక మార్గమన్నారు. ఉద్యమం చేస్తే మనం సాధించుకోగలుగుతామని రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మరియు దీక్షిత్ యాదవ్ కృష్ణ అభిమానులు, పెద్దలు, బీసీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# 19న టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం





**గన్నవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గన్నవరంలో నియోజకవర్గస్థాయి టిడిపి కార్యాలయం ను ఈనెల 19వ తేదీ ప్రారంభిస్తున్నట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం లో టిడిపి కార్యాలయం కోసం స్థానిక గ్యాస్ కంపెనీ వద్ద ఓ ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఈ మేరకు కార్యాలయ భవనానికి రంగులు వేయటం పూర్తికాగా, కార్యాలయంలో ఫర్నిచర్ ఇతరత్రా ఏర్పాట్లు వేగవంతం గా చేస్తున్నారు. కార్యాలయంలో జరుగుతున్న పనులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయం లో పలు మార్పులు, చేర్పులు చెపుతూ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుతం గన్నవరంలో ఉన్న కార్యాలయం సరిపోవటం లేదని దీంతో పెద్ద భవనాన్ని అద్దెకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ భవనంలో ఏర్పాట్లు పూర్తికావచ్చాయని ఈనెల 19వ తేదీ నుంచి కార్యాలయం అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు.

# నీలి పూడి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికై శంకుస్థాపన



**కృత్తివెన్ను,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మండల పరిధిలో గల నీలి పూడి గ్రామంలో పి ఎస్ హాస్పిటల్ నకు వెళ్ళు మార్గానికి సీసీ రోడ్డు నిర్మాణానికి గానూ ఎంపీపీ వారి గ్రాంట్ 2,50,000/- మరియు పంచాయతీ నిధులు 1,70,000/- మంజూరు కావడంతో ఈరోజు మంగళవారం నాడు ఉదయం సీసీ రోడ్డు నిర్మాణం లో భాగంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని కృత్తివెన్ను మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సర్పంచి కృష్ణ, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు పాశం ఆదిశేషులు, బుద్ధన బాబీ రాయపు రెడ్డి వెంకటేష్, రావూరి సత్యనారాయణ, పాశం నాగరాజు, ముత్యాల నాగేశ్వరరావు, పుప్పాల వెంకటేశ్వర్లు, పాశం రాము, పుప్పాల శ్రీనివాసరావు, పుప్పల సుబ్రహ్మణ్యం మరియు గ్రామస్తులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పిఎస్ హాస్పిటల్ నకు పోవు మార్గానికి సీసీ రోడ్డు నిర్మాణం పనుల నిమిత్తం నిధులను కేటాయించి వాటిని మంజూరు చేయడం తనకు, తమ గ్రామస్తులకు ఎంతో ఆనందంగా ఉందని ఆనంద వ్యక్తం చేశారు.

# దేశాభివృద్ధిలో యువశక్తి ముఖ్య పాత్ర పోషిస్తుంది-ఐ.అన్నమ్మ

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేద్దాం-జోజి కటాక్షం
- ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యా లపై అవగాహన





**జి.కొండూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** దేశాభివృద్ధిలో యువశక్తి ముఖ్య పాత్ర పోషిస్తుందని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్ట్ వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఇందుపల్లి అమ్మమ్మ పేర్కొన్నారు. మండలంలోని కందుల పాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మత్తు రహిత భారతదేశం ప్రచారంలో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యమన్నారు. దేశం యొక్క ఈ సవాలును స్వీకరిస్తూ మనం నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యంగా ఉండి, సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేద్దాం-జోజి కటాక్షం..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేద్దామని ఐ సి డి ఎస్ మైలవరం ప్రాజెక్టు జి. కొండూరు సెక్టార్ సూపర్వైజర్ జోజి కటాక్షం పిలుపునిచ్చారు. జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జోజి కటాక్షం మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలైన యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను చేయగలిగినదంతా చేస్తానని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దిగువప్రాంత భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం:ఎం.ఎల్ ఏ.




**కోడూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిధిలోని దిగువ ప్రాంత భూములకు సాగునీరు అందించడమే లక్ష్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం, ఊటగుండం, మందపాకల గ్రామాలకు వెళ్ళు పంట కాలువలను ఆయన పరిశీలించారు. ఇరాలి పంట కాలవ పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. స్థానిక పరిస్థితులను గురించి రైతులను, ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం పంట కాలువల పట్ల డ్రైనేజీల పట్ల, పూర్తిగా నిర్లక్ష్యం గా వ్యవహరించడం వల్లే నేడు రైతులకు ఈ పరిస్థితి ఎదురైందన్నారు. కానీ నేడు రైతుల సమస్యలు పరిగణంలోకి తీసుకొని పంట కాలువల పూడికతీతకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు మండలి వెంకట్రామ్, ఇరిగేషన్ డీఈ రవికిరణ్, ఏఈ విజయకుమార్ తో పాటు స్థానిక పార్టీ నేతలు రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**కోడూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు దేవన బోయిన రామారావు అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఊట గుండం గ్రామంలో రామారావు నివాసం వద్ద ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కోడూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బడే ఆదినారాయణ( చిన్న) మృతిచెందగా వారి స్వగృహం వద్ద కు వెళ్లి చిన్న కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్న మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కొంకెపూడి ఆంజనేయస్వామి దేవాలయంలో చోరీ



**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెడన మండలం కొంకేపూడి ఆంజనేయస్వామి దేవాలయంలో చోరీ జరిగింది. ఆలయంలోని హుండీ ని నగదు తో సహా దొంగలు లేపేశారు. ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించారు. ఆలయంలో సిసి కెమెరాలు లేకపోవడం వల్ల దొంగల ఆచూకీ తెలీడంలేదు. ఇది ఇంటి దొంగల పనే అని గ్రామస్తులు అంటున్నారు. హుండీ తోపాటు మరొక పెట్టె నుకూడా దొంగలు ఎత్తుకు పోయారు. ఈ ఆలయాన్ని ఇటీవలే నిర్మించారు. అప్పటి నుంచి హుండీ ని లెక్కించలేదు.

# నూతన తహశీల్దార్ ను కలసిన ఏపీజేఎఫ్ నాయకులు



**నందవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మండల కేంద్రం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏపీజేఎఫ్ మండల నాయకులు నూతన తహశీల్దార్ కె.శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేకూర్చే విదంగా జర్నలిస్టులు పని చేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోని పేద ప్రజలు తమ జీవన ప్రమాణాలు పెంచుకోవాలని అని అన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం తరపున పరిష్కరిస్తామని తహశీల్దార్ జర్నలిస్టుల కు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల ఏపీజేఎఫ్ గౌరవ అధ్యక్షులు పార్థసారధి,ఏపీజేఎఫ్ ఆదోని డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం నరసప్ప,ఏపీజేఎఫ్ నందవరం మండల అధ్యక్షులు జి రాజు,ఉపాధ్యక్షులు ఈరన్న,కోశాధికారి నాగేష్, ప్రధాన కార్యదర్శి ఎం హనుమంతు,మండల కార్యవర్గ సభ్యులు బి గోవిందు,యం ఎర్రన్న,సి భీమన్న,రుక్మన్ బాషా,అరవింద్, ఖలీల్ మరియు ఆదోని తాలూకా కార్యవర్గ సభ్యులు ఉరుకుందు,తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోల సంఘ అధ్యక్షునిగా పాండు ఏకగ్రీవం



**విస్సన్నపేట, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల వీఆర్వోల సంఘ అధ్యక్షునిగా పాండు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అందరూ అభినందనలు తెలిపారు.

# వీటిని తింటే బాడీలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి.. జాగ్రత్త..

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు




బాడీలో యూరిక్ యాసిడ్ పెరిగితే గౌట్, ఆర్థరైటిస్ సమస్యలు పెరుగుతాయి. అందుకే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ని తగ్గించుకోవాలి. బాడీలో ప్యూరిన్ పరిమాణం మారినప్పుడు యూరిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. ప్యూరిన్స్ సహజంగా ఉత్పత్తి అవుతాయి. కానీ, కొన్ని ఫుడ్స్‌లో కూడా ఇవి కనిపిస్తాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించేందుకు గౌట్, మంటలను తగ్గించేందుకు రెడ్ మీట్ వంటి ప్యూరిన్ ఫుడ్స్ తీసుకోవడాన్ని తగ్గించాలి. అలా ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.

**బేవరేజెస్..** షుగర్ డ్రింక్స్, బేవరేజెస్ తాగడం వల్ల బాడీలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి. బేవరేజెస్‌లో షుగర్ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఫ్రక్టోస్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ పెరుగుతుంది.

**ఆర్గాన్ మీట్స్..** ఆర్గాన్ మీట్స్ అంటే లివర్, కిడ్నీ, గుండె ఇలాంటివి. వీటిని తీసుకోవడం వల్ల బాడీలో యూరిక్ యాసిడ్ లెల్స్ పెరుగుతాయి. ముఖ్యంగా, చికెన్ లివర్, బీఫ్ లివర్, పోర్క్ కిడ్నీ వంటి ఫుడ్స్‌ని తగ్గించాలి.






**రెడ్ మీట్..** బీఫ్, పోర్క్ వంటి రెడ్ మీట్‌ని తినడం తగ్గించాలి. వీటితో తయారయ్యే హాట్ డాగ్స్, సాసెజెస్, వంటి ఫుడ్స్‌కి కూడా దూరంగా ఉండాలి. రెడ్‌మీట్‌లో ప్యూరిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి. దీంతో గౌట్ సమస్యలు కూడా పెరుగుతాయి. కాబట్టి, వీటిని తగ్గించాలి.

**సీఫుడ్..** సీఫుడ్, సెల్ఫిష్, సార్డినెస్ వంటి ఫుడ్స్‌ని కూడా తగ్గించాలి. ఇందులో కూడా ప్యూరిన్ కంటెంట్ ఉంటుంది. దీని వల్ల యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి.

**ఆల్కహాల్..** ఆల్కహాల్ తీసుకోవడం వల్ల బాడీలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరిగినట్లు పరిశోధనలు చెబుతున్నాయి. దీని వల్ల గౌట్ సమస్య పెరుగుతుంది. బీర్ తాగడం వల్ల ఈ సమస్య మరింతగా పెరుగుతుంది. కాబట్టి, ఆల్కహాల్ తాగడాన్ని తగ్గించాలి.

# ఘనంగా హనుమాన్ జంక్షన్ లో హారఘర్ తిరంగా అభియాన్ ర్యాలీ





**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలిపు మేరకు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యములో NDA కూటమి సహకారముతో బి జె పి కృష్ణా జిల్లా సెక్రెటరీ సింగవరపు భాస్కర్ గణేష్, బీజేపీ యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి యిర్రింకి నాగ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో హారఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. మచిలీపట్నం పార్లమెంట్, గన్నవరం నియోజకవర్గం, హనుమాన్ జంక్షన్ లోగల సిద్ధార్థ, నారాయణ, సాయి గౌతమ్ స్కూల్లోని సుమారు 1000 మంది విద్యార్థిని, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పరిసర ప్రాంత ప్రజలతో భారీ జాతీయజండా ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రధాన కూడలి నుంచి విజయడైరీ పాల కేంద్రం వరకు హారఘర్ తిరంగా ర్యాలీ యాత్ర జరిగింది. హర్ ఘర్ తిరంగా ర్యాలీ యాత్ర లో ముఖ్య అతిథిగా జనసేన గన్నవరం నియోజకవర్గ ఇంచార్జి చల్లమలశెట్టి రమేష్ బాబు, బీజేపీ కృష్ణా జిల్లా అధ్యక్షులు గుత్తికొండ, జనసేన కార్యకర్తలు, TDP మండల నాయకులు కార్యకర్తలు, గన్నవరం నియోజకవర్గ ఇంచార్జి తుంగల మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట మురళి గన్నవరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కురుమద్దాలి ఫణి కూమార్ , కో కన్వీనర్ పల్నాటి విద్యాసాగర్ , బి జె వై ఎం జిల్లా సెక్రెటరీ వీరమల్లు అభినందన, బీజేపీ మహిళ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా ఝాన్సీ రాణి, లఖ?ంరాజు మల్లికార్జున రాజు రాష్ట్ర వ్యవసాయ విద్యుత్ సెల్ కన్వీనర్, బి జె పి మండల పార్టీ అధ్యక్షులు జింకా నలగామరాజు, అన్నపరెడ్డి చంద్రశేఖర రెడ్డి గన్నవరం మండల అధ్యక్షులు, ఆలపాటి ప్రసాద్ , సీనియర్ జర్నలిస్ట్, లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల బహుకరణ



**విజయవాడ, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక బందర్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి సాయి సేవ సమితి సభ్యులు అయినటువంటి నాదెళ్ల ఉమాదేవి, కామేశ్వరి , సరస్వతి లు పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నిత్యం ఎంతోమంది విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇటీవల వివిధ పరీక్షల నోటిఫికేషన్ లు వెలువడినందున డీఎస్సీ విద్యార్థుల కొరకు కొత్తగా ముద్రణ ఆయిన పుస్తకాలను సాయి సేవా సమితి సభ్యులు గ్రంథాలయానికి బహుకరించారు. పత్రికలలో వచ్చిన పుస్తకాల బహుకరణ వార్తలను చూసి వారు కూడా తమ వంతు సహాయం చేయాలని తలచి , వార్తలకు స్పందించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం 3000 వేల రూపాయలు విలువ చేసే 11 డీఎస్సీ బి ఈ డి పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలలో పుస్తక బహుకరణ వార్తలను చూసి తాము కూడా తమ వంతు గా ఈ పుస్తకాల్ని గ్రంథాలయానికి అందిస్తున్నామని అన్నారు. మీరందరూ ఈ పుస్తకాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాక్షింస్తున్నామని అన్నారు. వాటిని గ్రంథాలయంలో రిఫరెన్స్ విభాగంలో చేర్చి విద్యార్థులకు పుస్తకాలను పరిచయం చేసి వీటిని అందరూ బాగా ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులు కొత్త పుస్తకాలను చూసి వీటితో బాగా చదివి ఉపయోగించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు , గ్రంధపాలకురాలు కే.రమాదేవి సాయి సేవ సమితి సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేపాకు నీటితో స్నానం చేస్తే ఈ సమస్యలన్నీ దూరం





వేపాకులో ఎన్నో అద్భుత గుణాలున్నాయి. ఇవి చర్మానికి చాలా మంచిది. వీటిని ఎలా మనం అందుకోవాలో తెలుసుకోండి. వేపలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరాన్ని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తాయి. ఇది ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. మంచి యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. వీటన్నింటిని మనం మన స్కిన్‌కేర్‌లో చేర్చుకోవాలంటే వేప నీటితో స్నానం చేయాల్సిందే. ఇలా చేయడం వల్ల ఏమేం లాభాలున్నాయో తెలుసుకోండి.

**వేప నీటి స్నానం..** వేపాకు నీటితో స్నానం చేస్తే చాలా చర్మ సమస్యలు దూరమవుతాయి. ఇది మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల చాలా లాభాలున్నాయి. ఇందుకోసం వేపాకుల్ని ఎలా వాడాలో తెలుసుకోండి.

**మొటిమలకి మందుగా..** వేపాకు నీటితో స్నానం చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. ఈ నీటితో ముఖాన్ని క్లీన్ చేసుకుంటే ముఖం సహజంగానే మెరుస్తుంది.

**మచ్చలకి మందులా..** అంతేకాదు, ముఖంపై మచ్చల్ని కూడా వేపాకులు దూరం చేస్తాయి. దీనికోసం వేపాకుల్ని పేస్టులా చేయాలి. అందులో 2 చెంచాల పెరుగు కలపాలి. ఈ పేస్టుని ముఖానికి రాయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేసుకోవాలి. దీని వల్ల నల్ల మచ్చలు తగ్గుతాయి.

**చుండ్రు..** కొంతమంది చుండ్రుతో బాధపడతారు. ఎన్నో షాంపూలు వాడినా,ఏ ఆయిల్ రాసినా సమస్య తగ్గదు. అలాంటి వారు నీటిలో వేపాకు వేసి మరిగించి ఆ నీటితో స్నానం చేయండి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే చుండ్రు తగ్గుతుంది. జుట్టు కూడా హెల్దీగా ఉంటుంది. దీంతో పాటు పేల సమస్య కూడా తగ్గుతుంది.

**చెమటలు..** కొంతమందికి ఏ సీజన్‌లో అయినా చెమటలు ఎక్కువగా వస్తాయి. అంతేకాకుండా చెమట వాసన కూడా వస్తుంటుంది. అలాంటివారు వేపాకు వేసిన నీటితో స్నానం చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. చెమట, చెమట వాసన పూర్తిగా తగ్గుతుంది.

**దురద..** కొందరికి చర్మంపై బొబ్బలు, పుండ్లు వస్తుంటాయి. అలాంటి సమస్యకి చెక్ పెట్టాలంటే వేపాకు నీటిని వాడాల్సిందే. ఈ నీటితో స్నానం చేస్తే శరీరంపై ఉన్న బొబ్బలు, దద్దుర్లు తగ్గుతాయి. చర్మ సమస్యలన్నీ దూరమవుతాయి.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

● ఈ నెల 15న గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం: జిల్లా కలెక్టర్







**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గుడివాడలో ముఖ్యమంత్రి పర్యటనకు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులతో కలిసి గుడివాడ పురపాలక సంఘం 24వ వార్డులోని తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్క్ లో గల అన్న క్యాంటీన్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. క్యాంటీన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయాలన్నారు. క్యాంటీన్లో ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు, క్యాంటీన్ కు ఎడం వైపున వేదిక, ర్యాంపు, నీడ కోసం షెడ్ నిర్మాణం, ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. క్యాంటీన్ ముందర డ్రైనేజీ మురుగు సవ్యంగా పోయే విధంగా పూడికతీత చేపట్టి చుట్టుపక్కల పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. అనంతరం ఆయన గుడివాడ మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో హెలిప్యాడ్ నిర్వహణ బాధ్యతలు మచిలీపట్నం ఆర్డీవో, అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లు, క్యాంటీన్ కు ఆహారం సిద్ధం చేయడంలో అక్షయపాత్ర సంస్థ ప్రతినిధులతో సమన్వయంకు గుడివాడ మున్సిపల్ కమిషనర్, ప్రజా వేదిక ఏర్పాట్లు, డ్యూటీ, మీడియా పాసుల జారీ గుడివాడ ఆర్డీవోకు అప్పగించారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలు, వేదిక వద్ద పారిశుద్ధ్యం, జంగిల్ క్లియరెన్స్ బాధ్యతలు నిర్వహించాలని మచిలీపట్నం, తాడిగడప మున్సిపల్ కమిషనర్లుకు సూచించారు. వేదిక వద్ద అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్సులు, వైద్యులు, మందులు సిద్ధంగా ఉంచాలని, వేదిక అలంకరణ, బ్యాక్ డ్రాప్ స్క్రీన్, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా జనరేటర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాకపోకల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత ఏర్పాట్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి పోలీసు బందోబస్తు చేపట్టాలన్నారు. తొలుత కలెక్టర్ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రాంగణంలో హెలిపాడ్ ను పరిశీలించినప్పటికీ, ఎన్టీఆర్ స్టేడియంలో హెలిపాడ్ కు అనుకూలమైన ప్రదేశంగా గుర్తించి ఖరారు చేశారు. ఈ సమావేశంలో ఐ.ఎస్.డబ్ల్యు డీఎస్పీ రాంబాబు, ఏఎస్పి ప్రసాద్, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, గుడివాడ ఆర్డిఓ పి పద్మావతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపి రాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, వెంకటే శ్వరరావు, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, డిపిఓ నాగేశ్వర నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సతీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లక్షలాదిమంది ఆకలి తీరుస్తున్న.. హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులతో భేటీ అయిన ఎమ్మెల్యే రాము

● గుడివాడలో హరే కృష్ణ మూమెంట్ వంటశాల నిర్మాణానికి సహకరిస్తా..





**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఏపీ ప్రతినిధులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గుడివాడ ప్రాంతంలో ఉన్న అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న సేవలను ఫౌండేషన్ ఏపీ వైస్ చైర్మన్ విలాస్ విగ్రహ దాస, రఘునందన దాస ఎమ్మెల్యే రాముకు వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫౌండేషన్ వంటశాలల ద్వారా అందిస్తున్న శుచికరమైన ఆహార పదార్థాలు తయారీ విధానాన్ని.. ఛాయాచిత్రాల ద్వారా ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్యే రాము చూపించారు. గుడివాడలో ఫౌండేషన్ వంటశాల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విలాస్ విగ్రహ దాస, రఘునందన దాస ఎమ్మెల్యే రాముకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల విజ్ఞప్తికి ఎమ్మెల్యే రాము సానుకూలంగా స్పందించారు. గుడివాడలో అవకాశం ఉన్నచోట హరే కృష్ణ మూమెంట్ వంటశాల నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. మనిషిలో ఆలోచన శక్తిని పెంపొందించేలా అక్షయపాత్ర మరియు హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ ద్వారా నిత్యం లక్షలాదిమందికి శుచికరమైన ఆహారాన్ని అందిస్తూ చేస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. అంత గొప్ప సంస్థ గుడివాడలో వంటశాల ఏర్పాటు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు తాను అన్ని విధాలుగా సహకరిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము కృష్ణ భగవాన్ ని ఫోటో చిత్రం, భగవద్గీతను ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవయవ దానంతో. నిర్జీవులైన వారు ప్రాణదాతలు అవుతారు..

● కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి భవిరి శంకర్ నాథ్




**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయుని డిఎంఈ రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రధానోపాధ్యాయిని రాణి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి భవిరి శంకర్ నాథ్ విద్యార్థినీ విద్యార్థులకు అవయవ దాన ప్రాముఖ్యత గూర్చి సవివరంగా తెలియజేస్తూ ప్రమాదం జరిగి మెదడు నిర్జీవమైనప్పుడు అలాంటి వారి అవయవాలైన గుండె ఊపిరితిత్తులు కాలేయము క్లోమం మూత్రాశయం పెద్ద ప్రేమలు చిన్న ప్రేమలు తదితర వేరొకరికి దానం చేయడం ద్వారా నిర్జీవులైన వారుకూడా ప్రాణదాతలు అవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ చేపట్టే వివిధ సేవా కార్యక్రమాలు గూర్చి తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను జూనియర్ రెడ్ క్రాస్ సభ్యులుగా చేరవలసిందిగా శంకర్‌నాథ్ ఆహ్వానించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గుడివాడ సబ్ బ్రాంచ్ వైస్ చైర్మన్ మడకా ప్రసాద్, శ్రీనివాస్ మరియు పలువురు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

# జి.కొండూరు ఎంపీడీవో గా తిరిగి బాధ్యతలు చేపట్టిన అనురాధ





**జి.కొండూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.అనురాధ మంగళవారం భాద్యతలు చేపట్టారు. 2024 సాధారణ ఎన్నికల బదిలీలలో భాగంగా జి.కొండూరు మండలం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న అనురాధ గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి బదిలీపై మరల జి.కొండూరు మండల అభివృద్ధి అధికారిగా మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎంపిడివో అనురాధ కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. జి. కొండూరు మండల ఎంపిడివో గా గతంలో మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారన్న పేరు ఆమెకు ఉంది.

NOTICE
IN THE HON'BLE COURT OF THE II ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
I.A.NO.388/2023
IN
I.P.NO.61/2021
Between:
Gannavarapu Srinivas ... Petitioner
AND
Karubugatha Bangara Rao and Other's ... Respondents
To
5 th Respondent : Mokara Yamini Vamsi, D/o. Late Mokara Srinivas Rao, Hindu, Aged about 27 years, resident of Door No.9-44-19, 8 th line, Kummari Veedi, Kothapeta, Vijayawada-1
(Propsed 5 th Respondent)
The above named Petitioner filed the above petition against you and other Respondents for condonation of delay in fling LR Petition for implead of you as proposed 5 th respondent in the main petition as legal representatives of deceased 2 nd respondent (Karubugatha Nagamani) and the said petition was posted to 20-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444
Dt 13/08/2024,
Vijayawada.

NOTICE
IN THE HON'BLE COURT OF THE II ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
I.A.NO.389/2023
IN
I.P.NO.61/2021
Between:
Gannavarapu Srinivas ... Petitioner
AND
Karubugatha Bangara Rao and Other's ... Respondents
To
5 th Respondent : Mokara Yamini Vamsi, D/o. Late Mokara Srinivas Rao, Hindu, Aged about 27 years, resident of Door No.9-44-19, 8 th line, Kummari Veedi,Kothapeta, Vijayawada-1
(Propsed 5 th Respondent)
The above named Petitioner filed the above petition against you and other Respondents to set aside the abatement against the 2 nd Respondent dated 29.08.2023 and the said petition was posted to 20-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate, Jadagamvari Street,
Suryaraopet, Vijayawada-2.
Ph: 2432345; 9848128444.
Dt 13/08/2024,
Vijayawada.

NOTICE
IN THE HON'BLE COURT OF THE II ADDL SENIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
I.A.NO.390/2023
IN
I.P.NO.61/2021
Between:
Gannavarapu Srinivas ... Petitioner
AND
Karubugatha Bangara Rao and Other's ... Respondents
To
5 th Respondent : Mokara Yamini Vamsi, D/o. Late Mokara Srinivas Rao, Hindu, Aged about 27 years, resident of Door No.9-44-19, 8 th line, Kummari Veedi,Kothapeta, Vijayawada-1. (Propsed 5 th Respondent)
The above named Petitioner filed the above petition against you and other Respondents for implead of your as proposed 5 th respondent in the main petition as legal representatives of deceased 2 nd respondent (Karubugatha Nagamani) and the said petition was posted to 20-08-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
CH.AJAY KUMAR,
Advocate
Jadagamvari Street,
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444
Dt 13/08/2024,
Vijayawada.

# మోక్షజ్ఞ ఎంట్రీతో రెండుగా చీలనున్న నందమూరి ఫ్యామిలీ?




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ వారసుడిగా మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశం చేయబోతున్నాడు. అతన్ని పరిశ్రమకు పరిచయం చేసే బాధ్యతను బాలయ్య హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మకు అప్పజెప్పాడు. పురాణాల ఆధారంగా కథ ఉంటుందని అంటున్నారుకానీ దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. అదిగో ఇదిగో అంటూ వస్తోన్న వార్తలకు ఎట్టకేలకు చెక్ పడినట్లైంది. మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంతో నందమూరి కుటుంబం రెండుగా చీలిపోనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగు సినీ పరిశ్రమకు నందమూరి తారకరామారావు మూల స్తంభమని చెప్పొచ్చు. రెండు, మూడు తరాలవారిగా చెన్నైలో ఉండిపోకుండా తెలుగు పరిశ్రమ ప్రత్యేకంగా విరాజిల్లాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్, ఏఎన్నార్ ఎంతో కష్టించి మద్రాసు నుంచి హైదరాబాద్ కు తరలించారు. ఎన్టీఆర్ వారసుడిగా పరిశ్రమలోకి అడుగు పెట్టిన నందమూరి బాలకృకష్ణ కెరీర్ పరంగా మంచి ఫామ్ లో ఉన్నారు. వరుసగా హ్యాట్రిక్ విజయాలు సాధించి ప్రస్తుతం తన 109వ సినిమాను బాబీ దర్శకత్వంలో చేస్తున్నారు. ఎన్టీఆర్ మొదటి తరం కాగా, రెండోతరంగా బాలయ్య కొనసాగుతున్నారు. మూడోతరంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ కొనసాగుతున్నారు. మౌనంగా ఉండటంపై ఆగ్రహం తారక్ పరిశ్రమలోకి అడుగుపెట్టి 25 సంవత్సరాలవుతోంది. కెరీర్ మొదట్లో తెలుగుదేశం పార్టీ తనను భుజానికెత్తుకుంది. కాలక్రమంలో విభేదాలు తలెత్తడంతో టీడీపీ కార్యకర్తలు ఎన్టీఆర్ కు దూరంగా ఉంటున్నారు. ఇటీవల చంద్రబాబు జైలులో ఉన్న సమయంలో కూడా ఎన్టీఆర్ మౌనంగా ఉన్నారు. దీనికితోడు చంద్రబాబు, బాలయ్య, లోకేష్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన కొడాలి నాని, వల్లభనేని వంశీని అదుపులో పెట్టకపోవడంపై కూడా టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా బాలయ్యవైపే ఉన్నారు. బాలయ్య వారసుడిగా మోక్షజ్ఞ అడుగు పెట్టగానే అతన్ని భుజానికెత్తుకుంటారుకానీ తారక్ ను మాత్రం దూరం పెడతారనే అర్థమవుతోంది. ప్రస్తుతం నందమూరి కుటుంబంలోని ఇతర సభ్యులతో తారక్, కల్యాణ్ రామ్ దూరంగా ఉంటున్నారు. మోక్షజ్ఞ అడుగుపెడితే ఎన్టీఆర్ కు ఇప్పుడు కాస్తో కూస్తో ఉన్న టీడీపీ ఫాలోయింగ్ కూడా తగ్గిపోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హీరోగా మోక్షజ్ఞ విజయం దక్కించుకున్న వెంటనే తారక్ కు చెక్ పెడతారని కొందరు విశ్లేషకులు తమ అభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు.

# యాంకర్ సుమపై రవితేజ సీరియస్

యాంకర్ సుమ గురించి ప్రత్యేకంగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నిజానికి ఆమె తెలుగు అమ్మాయి కాకపోయినా ఆమె అంత బాగా మరే ఇతర తెలుగు యాంకర్ షోస్ చేయలేదు అన్నట్టుగా ఆమె తనదైన మార్క్ సృష్టించుకుంది. సందర్భం ఏదైనా, వేదిక ఎక్కడైనా.. మైక్ పట్టుకుంటే చాలు తన మాటల సవ్వడితో అందరినీ మైమరిపిస్తుంది. స్పాంటేనియస్ గా పంచులు వేయడమే కాదు.. ఎదుటి వాళ్ల పంచ్‌లకు వెంటనే రివర్స్ కౌంటర్ ఇవ్వడం ఈ యాంకరమ్మ స్టైల్. ఎప్పుడూ కూల్ గా నవ్వుతూ, నవ్విస్తూనే ఉంటారు సుమ. కేరళ అమ్మాయి అయినప్పటికి, తెలుగు అనర్గళంగా మాట్లాడుతూ స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. చేసేది ఏ షో అయినా, అక్కడున్నది స్టార్ హీరోనైనా అందరి కళ్లు తనవైపు తిప్పుకునేలా చేయడంలో సుమ సిద్ధహస్తురాలు. ఇంకా చెప్పాలంటే స్టార్ హీరోలందరికి కూడా బెస్ట్ యాంకర్‌గా సుమ నిలిచిపోయారంటే ...ఆమె క్రేజ్ ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. యంగ్ హీరోలు సైతం సుమను అభిమానిస్తుంటారు. ఆ మధ్య మీడియా వాళ్ల గురించి సరాదాగా మాట్లాడింది కూడా సీరియస్ కావడంతో వెంటనే క్షమాపణలు చెప్పిన గొప్ప గుణం ఆమె సొంతం. అలాంటి సుమపై మాస్ రాజా రవితేజ సీరియల్ అయ్యారు. ఈ ఘటన మిస్టర్ బచ్చన్ ప్రమోషన్స్‌లో చోటు చేసుకుంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. ఈక్రమంలో హీరో రవితేజ, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేలను యాంకర్ సుమ ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు. ఈ సమయంలో రవితేజ యాంకర్ సుమపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యాంకర్ సుమ అడిగిన ప్రశ్నలకు రవితేజ వన్ వర్డ్ ఆన్సర్ ఇవ్వడంతో ఇదేంటని ఆమె ప్రశ్నించారు. దీనిపై రవితేజ మాట్లాడుతూ.. అంటే ఇప్పుడు కథ అంతా చెప్పేయాలా ఏంటి అంటూ సెటైర్ వేస్తాడు. ఇదింతా కూడా సరాదాగానే జరిగింది. దీనిపై దర్శకుడు హరీష్ శంకర్ సైతం రియాక్ట్ అయ్యారు. యాంకర్ సుమ మీద సీరియస్ అయిన రవితేజ అంటూ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.



గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు.. కుదరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన టిడిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మసిముక్కు వేణుగోపాలరావు అక్కడ ప్రజలు నిలుబడి వుండటం గమనించడం జరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వ వసతులు ప్రజలందరికి అందేలా అలాగే ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలనే ఎమ్మెల్యే రాము లక్ష్యం కోసం.. ఆసుపత్రి డాక్టర్ కోరిన విధంగా కుర్చీలు వితరణ చేసిన మాజీ సర్పంచ్ వేణు గారికి ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేసారు.

–గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :

# జొన్నపాడు గ్రామంలో బిజేపీ నాయకుల బైక్ ర్యాలీ



**నందివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర గర్ తిరంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని ఒక విధానంతో భారతదేశం అంతటి కార్యక్రమం చేయాలని మోడీ గారి పిలుపుతో జొన్నపాడు గ్రామంలో సుమారు 50 బైకులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నందివాడ అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్ మరియు జొన్నపాడు అధ్యక్షులు కొల్లారెడ్డి అంజి రెడ్డి, కొల్లారెడ్డి బాబి, కొండపల్లి సుబ్బారెడ్డి, ఈడ్పుగంటి అజయ్ బాబు, దాసరి దావీదు, నత్త నరేష్, చెన్నం కిషోర్, దేగల నాగరాజు, కొండపల్లి శ్రీకాంత్ రెడ్డి, రుజల రవిబాబు, మేకల శోభనాద్రి పెట్టేటి పోనూరు రోస్ రెడ్డి దేగల రాజేష్ జనార్ధనపురం దుర్గారావు ఉపాధ్యక్షులు సంగటి త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులే మన సమాజానికి వెన్నెముక



**కోడూరు, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రైతులే మన సమాజానికి వెన్నెముకని మనం తినే ఆహారాన్ని అందచేయటానికి రైతులు పడే కష్టాలు మరువలేనివని కోడూరు ఎస్సై పి శిరీష అన్నారు. మంగళవారం కోడూరు గొల్లపాలెం రోడ్డు సమీపంలో వరి నాట్లు వేస్తున్న మహిళల దగ్గరకు వెళ్లి వారి వ్యవసాయ కష్టాలను తెలుసుకుంటూ వారితో పాటు కాసేపు నాటు వేశారు. ఈ సందర్భంగా మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి నన్ను చదివించబట్టే నేను ఈరోజు ఈ స్థాయికి వచ్చానని, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందని రైతులు అందరూ ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జ్ గారి కోర్టులో విజయవాడ
A.R.B.E.P.No. 1800/2019 in A.O.P.No. 1009/2011
మధ్య : శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ .. డి.హెచ్.ఆర్.
అండ్
1. షేక్ రియాజ్. 2. నక్కలపూడి సునీల్ కుమార్ ... జె.డి.ఆర్స్
నోటీసు
టూ :
జడ్జిమెంట్ డెబీటర్ నెం. 1 : షేక్ రియాజ్, తండ్రి : మొహిద్దీన్, నివాసం : డోర్ నెం. 3-8, పెనమలూరు, తాడిగడప, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521139.
పై జడ్జిమెంట్ డెబీటర్ నెం. 1 అయిన మీకు పైన తెలిపిన కోర్ట్ ద్వారాను నోటీసులు పంపినా మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు చేయవలసిందిగా 12 వ అదనపు జిల్లా జడ్జ్ గారి కోర్టులో విజయవాడ వారు ఆర్డర్ వేస్తూ. ది. 28-08-2024కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ. గం. 10.30 ని॥లకు మీరు స్వయంగాగాని లేదా మీ అడ్వకేట్ ద్వారా గానీ పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును. లేనియెడల సదరు ఈ.పి. మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 28-08-2024
బత్తుల వెంకటేశ్వర్లు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
విజయవాడ, సెల్ : 7702342345

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188